Reg. No. 1118. నిడివపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL. 31. ANDHRA PATRIKA, MADRAS. TUESDAY, 16-5-1944 No. 39

315970

మిత్రరాజ్య రక్షణవిధానం: భారతదేశ ప్రాధాన్యం

భారతసమస్యల పరిష్కారానికై వైస్రాయికి లండన్‌పత్రిక సూచనలు

లండను, మే 13:

భారతి సమస్యల పరిష్కారానికి వైస్రాయి వేవెల్ ప్రభువు ఆమోదించడానికి వీలయిన ఒక కార్యక్రమాన్ని లండను "అబ్జర్వర్" పత్రిక ఈరోజు సంపాదకీయపుటలో ప్రధాన శీర్షిక కింద ప్రకటిస్తున్నది. ప్రస్తుతం లండనులో జరుగుతున్న కామన్వెల్త్ రాజ్యాల సమావేశాన్ని గురించి వివరిస్తూ ఈపత్రికరాజకీయవిలేఖరి ఈ వ్యాసంలో ఇలా తెలియజేస్తున్నాడు: "భారతదేశ సమస్యలను పరిష్కరించే విషయంలో అభినివేశ రాజ్యాలు శ్రద్ధ తీసుకోవడం అవసరమని చెప్పడానికి అనేక కారణాలు వున్నవి. హిందూమహాసముద్ర రక్షణవిధానంలో భారతదేశానిది కీలకస్థానం. హిందూమహాసముద్రంలో మిత్రరాజ్య రక్షణబలంపైనే దక్షిణాఫ్రికా భద్రత, పసిఫిక్ రాజ్యాలభద్రత ముఖ్యంగా ఆధారపడివున్నది. మారప్రాచ్య యుద్ధంలో భారతదేశం ప్రముఖ ఆశ్రయం. ఆస్ట్రేలియా, న్యూజీలెండు దేశాలకు దూరప్రాచ్య యుద్ధగమనంతో ప్రధానమైన ప్రత్యక్షసంబంధం వున్నది. మిత్రరాజ్యశిబిరంలో భారతదేశానిదే దుర్బల స్థానమని జపాను ప్రచారకశాఖ అభిప్రాయపడుతున్నది."

కార్యక్రమ వివరాలు

వైస్రాయి వేవెల్ ప్రభువుకు అంగీకృతమయ్యే కార్యక్రమాన్ని ఈ రాజకీయ విలేఖరి ఇలా వివరిస్తున్నాడు: "ఈ కార్యక్రమంలో ప్రథమదశ యిది: వివిధ రాజకీయ పక్షాల మధ్య ఏకీభావాన్ని యేర్పరచడానికి సమాలోచనలు జరగనివ్వడం; కౌలాగార బద్ధులైవున్న కాంగ్రెస్‌వారు, ఇతర ప్రముఖులుకూడా వివిధ పక్షసమాలోచనలలో పాల్గొనడం ఆటంకం నివారణ సంఘాన్ని స్థాపించడం. దీనిలో అనేకమంది సభ్యులు వుండడానికి వీలున్నది. కర్తవ్యాలలో స్వయం సహాయవిధానం, సహకార

2 వేజీ చూడుడు

జీవరాజ్ మెహతా బేషరతు విడుదల

హుతీసింగ్‌గారు కూడా

బొంబాయి, మే 15:

జీవరాజ్ మెహతా, దయాభాయ్ పటేల్, సి. పి. హుతీసింగ్‌గార్లను ప్రభుత్వం ఏరకమైన షరతులు లేకుండా విడుదల చేసింది.

డాక్టర్ జీవరాజ్ గాంధీ, హుతీసింగ్ గాంధీ అనారోగ్యకారణాలవల్ల ప్రభుత్వం ఇవ్వరకే పెరోల్‌పై విడుదల చేసివున్నది.

దోపిడి కేసులో ముద్దాయిల విడుదల

లక్నో, మే 14:

ఆయుధపాణులైవచ్చి బందిపోటుచేసి తమ నేరమునకుగాను విచారింపబడుచుండిన భట్‌పుర్వా తాలూకాదారు శంకూరు రాజేంద్రబహద్దూర్ సింగుగారును, ఆతని నౌకర్లు 11 మందిని లక్నో సెషన్సు జడ్జి విడుదల చేయబడిరి.

ప్రాసిక్యూషనువారి వాదము ఈ క్రింది విధముగా నున్నది: పదవ తాలూకాదారు గత సంవత్సరము ఫిబ్రవరి 26 తేదీన 11 మంది నౌకర్లతో తన కవుడాదారు ఇమామియింటికి వెళ్లి ఇంటిలోనివారిని భయపెట్టుటకు తుపాకులు కాల్చెను. ఇంటిలోనివారు కొడ్డిగ్రోనను పారిపోయిరి. అంతట వారు యింటినిదోచుకొని తనుల దెట్టిరి. సాయుధులతో వారు తప్పించుకొని పోవుచుండగా గ్రామకాపలాదార్లు వారి నెదుర్కొనిరి. తాలూకాదారు తుపాకులు కాల్చి యిద్దరు గ్రామస్థులను గాయపరిచెను. (అ. ప్రె)

గాంధిజీ స్థితి

పేగులలో కొంకి పురుగు లున్నవట

డా॥ భరూచా పరీక్షా ఫలితం

బొంబాయి, మే 14

డా॥ పి. సి. భరూచా గారు ఈ రోజున మహాత్మా గాంధిని పరీక్షచేశారు. గాంధిజీ పేగుల సంబంధమైన వ్యాధి వల్ల బాధపడుతున్నట్లు తెలుస్తున్నది. కడుపులో కొంకి పురుగులు వున్నట్లు వైద్యులు తెలుసుకోగలిగారు.

గాంధీజీ ఆరోగ్యాన్ని గురించి నేడు వెలువడిన ప్రకటన ఇలా తెలియజేస్తున్నది.

"మహాత్ముడు పగలంతా ప్రశాంతంగా గడిపాడు; రాత్రి హాయిగా నిద్రపట్టింది. గాంధీజీ మొత్తంమీద బలకితీరినట్లే కనిపిస్తున్నాడు. ఈ రోజున చేసిన పరీక్షలవల్ల పేగులలో కొంకిపురుగులు వున్నట్లు తేలుస్తున్నది. వీటి కారణంగానే, ఆయనలో రక్తహీనత కనిపిస్తున్నది. యథోచిత చికిత్స చేయవలసివుంటున్నది."

ఈ ప్రకటనపై డా॥ గిల్డరు, భరూచా, డా॥ సుశీలా నాయర్, డా॥ గజ్జార్ గారలు సంతకాలు చేశారు.



తీర్థప్రజగా వచ్చారు

ఆదివారం సెలవు కావటంతో ఈ సాయంత్రం మహాత్ముడు జుహు సముద్రతీరంలో ప్రార్థన జరిపినపుడు, బ్రహ్మాండమైన జనసమూహం చేరింది. అనేకమంది స్త్రీలు, పురుషులు, బాలబాలికలు హాజరైనారు. ఆప్రాంతంలో నివసించే చాలామంది యూరోపియనులు, అమెరికనులు, మిలిటరీ ఉద్యోగులు ప్రార్థనను శ్రద్ధతో పరికించారు. సమీపప్రాంతాలనుంచి రైలుబస్సు కిక్కిరిసివస్తున్నవి. శాంటాక్రజ్ రైల్వేస్టేషనే జుహూరోడ్ దగ్గరస్టేషను. ఈ స్టేషనులో దిగి మూడున్నరమైళ్లదూరం సముద్రతీరానికి నడవవలసి వుంటుంది.

శాంతిసేకతనకు భేదిన సరుదమూర్ మాలిక్‌గారు నేడు ప్రార్థనగీతాలను పాడారు. ప్రార్థన పూర్తికాగానే, మహాత్ముడు తనపర్ణశాలకు వెళ్ళిపోయాడు. కాని ప్రజలు దర్శనమివ్వవలసిందని అర్థించారు. అంచేత గాంధిజీ బయటికి వచ్చి తిప్పమీద నిలుచునిదర్శన మిచ్చాడు.

బర్మా యుద్ధం

జపాను ప్రధాని ప్రసంగం

ఇంఫాల్‌పై తమ సేనల ఒత్తిడి సాగుతున్నదట

లండను, మే 14:

జపాను ప్రధాని జనరల్ హిడెకీ టోజో ఉపన్యాసాన్ని టోకియోరేడియో ఈ రోజు బ్రాడ్‌కాస్టు చేసింది ఈ ఉపన్యాసంలో వున్న విశేషాలు ఇవి:

"ప్రాచ్యదిశనా, పశ్చిమదిశనా కూడా యుద్ధగమనంలో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితిని బట్టిచూస్తే, అతి ప్రధానమైన సంఘర్షణలు జరగబోతున్నవని చెప్పవలసివస్తున్నది. జపానును పరాభూతం చేయడానికి బ్రిటిషువారు, అమెరికాలు తమ సర్వశక్తి సామర్థ్యాలను ప్రయోగిస్తున్నవి. బ్రిటిషు అమెరికాల పతంత్రాలను తుదముట్టి నాశనం చేయడానికి జపాను కూడా స్థిరసంకల్పంతోనే వున్నది.

"పసిఫిక్ యుద్ధరంగంలో అమెరికన్ సేనలు ఎదురుముట్టడి అతి సాహసోపేతంగా, పెద్ద యెత్తునే విజృంభించి సాగుతున్నది. ఈరంగంలో అమెరికను సేనలు మొత్తంమీద త్వరిత గతినే పురోగమిస్తున్నవి. జపానుసేనలు బర్మా-ఇండియా సరిహద్దులపైగా చొచ్చుకు పోగలిగినవి. ప్రస్తుతం ఇంఫాల్‌పై పోరుసాగిస్తున్నవి.

"ప్రాచ్య ఆసియారంగంలో జపాన్ సేనల విజృంభణతోపాటు జర్మనీకూడా ఎదురుముట్టడికి అవసరమైన సన్నాహాలన్నిటినీ పూర్తిచేసుకున్నది. జర్మనీ ఎదురుముట్టడిని ఇప్పటికే ప్రారంభిస్తున్నట్లుకూడా సూచనలు కనిపిస్తున్నవి. అమెరికన్, బిటిషు సేనలను అంతిమయుద్ధంలో ఎదుర్కొనే అవకాశంకోసం జర్మనీ పరిపూర్ణ విశ్వాసంతో ఎదురు చూస్తున్నది."

లండను, మే 14:

భారత క్షామ బాధితుల సహాయార్థం యీదినం ఆల్బర్ట్ హాలులో ఒక సంగీత ప్రదర్శనం జరిగెను. దాదాపు 7 వేలమంది హాజరైరి. విఖ్యాత ఆంగ్ల సంగీత విద్వాంసులు పాల్గొనిరి.

చైనాలో జపాన్ విజృంభణ

ఇతరరంగాల్లో నిపరాజయాలను కప్పిపుచ్చుకోడానికే ఈ దండయాత్ర

జపాన్ సైనికస్థితి: అమెరికన్ నౌకాప్రముఖుని అభిప్రాయం

వాషింగటన్ (కేబుల్ ద్వారా) దక్షిణ ప్రాంతాలపై తనపట్టు సడలుతువుందని గ్రహించి జపాను ఆసియాఖండంలోని లోపలిభాగముల రక్షణలను బలపర్చుకొనుయత్నంలో నిమగ్నమై యున్నది. కేంద్రపసిఫిక్, హిందూమహాసముద్రం, న్యూగినీ దీవుల ప్రాంతములలో అమెరికను నిత్రమండలి నౌకాదళాలు ఎదురులేకుండా తిరగడం, న్యూగినీకోస్తాపెంట మిత్రమండలి పదాతిదళాల పురోగమనం, చైనా భూభాగంలో చైనా, అమెరికా విమానదళాలు వృద్ధిగావడం వీటన్నింటివల్ల జపానుకు దక్షిణ ప్రాంతములలో గల సంబంధమునకు అంతరాయం కలుగక తప్పదు అని సూచిస్తూవున్నామని, ఇదివరలో ఆసియా సముద్రాల్లోని అమెరికను నౌకాదళాలకు అధిపతిగావున్న అడ్మిరలు హారీయార్నెలుగారు వ్రాస్తున్నారు.

"పరిమితియైన వైమానిక, నౌకాబలంతో తన వెలుపలి రక్షణశ్రేణులు కాపాడుకోగలనని జపాను ఇంతవరకూ ఋజువు చేసుకోలేక పోయింది. మనవైమానిక బలం అధికమవడం వల్ల జపాన్ సప్లయి రహదారులకు ప్రమాదస్థితి ఆసన్నమైనదనుటకు సందేహంలేదు. మిత్రమండలి జలాంతర్గాములు జపాను సముద్రాలలో విజయవిహారము చేయుచున్నవి.

ఈ పరిస్థితిని గమనించియే తన ఉత్తర దక్షిణ సప్లయి రహదారులను కాపాడుకొనుటకు, చైనాలోని రక్షణలను బలపరచుకొనుటకు తిరిగి నేడు చైనాలో తీవ్రయుద్ధమును ప్రారంభించింది. మిత్రమండలి ఇటీవల ప్రారంభించిన యెదురుదాడులు కూడా జపాన్‌ను ఇట్టి చర్యకు పురికొల్పినది అయితే చైనా ఆక్రమణ కార్యక్రమం చాల ప్రమాదకరమైనదని తెలుసు. కాని ఇప్పుడు గత్యంతరంలేదు. నిస్పృహ, నిరాశ జపానునుఎదుర్కొంటున్నవి. అంచేతనే ఈ ఆఖరు ప్రయత్నం చేస్తూవుంది. వెలుపలిరక్షణలు కూలిపోక ముందే చైనాలో తన స్థితిని జపాను చక్కబెట్టుకోవాలి. అమెరికను సహాయం అధికంగా అందక ముందే, జపాను చైనా సమస్య తేల్చుకోవాలి

"ఇతర రంగాల్లో మారినట్లే చైనాలోనూ యుద్ధగమనం మిత్రమండలి వినూత్న బలాధిక్యతవల్ల మారిపోతుంది. సందేహంలేదు."

భారతదేశంలో ప్రజాప్రతినిధుల ప్రభుత్వం

వెంటనే ఏర్పరచుట భావ్యం

బ్రిటను కోఆపరేటివు గిల్డు మహాసభ తీర్మానం

లండన్, మే 14:

నేటిదినము ఇచ్చట జరిగిన నేషనల్ కోఆపరేటివు గిల్డు మహాసభలో భారతదేశమును గూర్చి ఈ క్రింది తీర్మానం గావింపబడెను:—

భారతదేశములో ఏర్పడిన విషమ స్థితిని పరిష్కరించు విషయమునను, స్వపరిపాలనము, పేదరికం లేకుండ చేయుటమున్నగు అట్లాంటిటికు చార్టరులోని సూత్రములను భారతదేశానికి అనువర్తింపచేయు విషయమునను బ్రిటిషు ప్రభుత్వమువారు చూపుచున్న అశ్రద్ధకు ఈ సభవారు ఆందోళన చెందుచున్నారు. ప్రభుత్వమువారు వెంటనే భారత రాజకీయ ఖైదీలను విడుదల చేయవలయు ననియు, భారతదేశంలోనిజరుగు ప్రజాప్రతినిధి ప్రభుత్వం ఏర్పరచుటకై వివిధరాజకీయ పక్షముల ప్రతినిధులను సమావేశపరుప వలెననియు, ఇట్టి ప్రభుత్వమేర్పడ అవసరమైనచో సుహృద్భావంగల బ్రిటిషు ప్రతినిధుల సహాయాన్నికూడ పొందవలెనని ఈ సభవారు కోరుచున్నారు.

మానవుల సాంఘిక హక్కుల పత్రము

సంధిపత్రములో చేర్చవలెనను సూచన

అంతర్జాతీయ కార్మికసభ తీర్మానము

ఫిలెడల్ఫియా, మే 14:

చరిత్రాత్మకమగు 26 వ అంతర్జాతీయ కార్మిక మహాసభ శుక్రవారం రాత్రి సమాప్తమయ్యెను. యుద్ధానంతరము సంధి సభలో పాల్గొనుచు నవకాశముకల దేశముల వారందరు ఈ సభలో పాల్గొనిరి. ఈ సభవారు సామాన్య మానవుల సాంఘిక హక్కుల పత్రము నొకదానిని ఆమోదించిరి. ఈ 'చార్టరు' సంధిపత్రమునందలి ముఖ్య పెక్కు నలలో నొకటిగానందు అవకాశము కలదు. ఈ చార్టరులో ప్రత్యేక సూత్రములు కొన్ని నిర్వచింపబడుచున్నవి. ఈ సూత్రములను మిత్రదేశముల వారు సంధిపత్రములో నిముడ్చ ప్రయత్నింపవలెనని సభవారు సూచించిరి. ఈ సూత్రములు పనిచేయుటకు గల హక్కును గారంటీ చేయుటకును, జీవిత ప్రమాణములను వృద్ధిచేయుటకును, ఉద్యోగమునకు సంబంధించిన కనీస ప్రమాణముల నిర్వచనమునకును, స్వేచ్ఛగా, నిరాటంకముగా సమావేశమగు హక్కును అంగీకరించుటకును, సమష్టి బేరమునకును సంబంధించి యున్నవి.

ఉద్యోగము విషయమునను, పనివారి పరిస్థితుల నభివృద్ధిచేయు విషయమునను ఈ హక్కుల పత్రములో వివిధ ప్రభుత్వములవారి పై కొన్ని కనీస బాధ్యతలు మోపబడినవి. నిరుద్యోగముపల్లను, అల్పజీవన ప్రమాణముపల్లను ప్రపంచమంతటికిని ఆపద్ధము వాటిల్లుము గనుక వివిధ ప్రభుత్వములవారు నిరుద్యోగమును ప్రతిఘటింపకుండకుండ వీలులేదను సిద్ధాంతము, అల్పజీవన ప్రమాణములను యథాప్రకారముగా నుంచ వీలులేదను సిద్ధాంతము సదరు సాంఘిక హక్కుల పత్రములో నిర్వచింపబడినవి. ' రాయిటర్.

కీ॥ శే॥ శ్రీ ఎ. వి. నరసింహం పంతులుగారు

మదరాసు, మే 15:

వెంకటతిరువల్లిక్కేణి హిందూ హైస్కూలు తెలుగు అధ్యాపకులుగను, తరువాత మేకీ రాణీ కళాశాలలో పండితులుగను పనిచేసిన శ్రీ ఏ. వి. నరసింహం పంతులుగారు నిన్నరాత్రి తిరువల్లిక్కేణి శివరామన్ వీధిలో చనిపోయారని తెలుపుటకు విచారముచున్నది.

కోహిమా ప్రాంతంలో తిరిగి యుద్ధప్రజ్వలనం

శత్రువుకు సంఖ్యాబలం తగ్గినా స్థానబలం మాత్రం బాగావున్నది

పోట్సాంగ్‌బం మిత్రసేనల వశమైనది

కోహిమారంగం, మే 11: కోహిమా ప్రాంతంలో యుద్ధం రెండురోజుల పాటు మందంగా యుండి మళ్లీ యీ దినం ప్రజ్వరిల్లింది. ఉదయము 4 గంటలకి మిత్రసేనలు శత్రుస్థావరాల మీదికి దెబ్బ తీశాయి. జెయిలుకొండ, దానికి సమీపంగా నుండే యఫ్. యస్. డి. కొండ నైరతిలో గల పిపుల్‌కొండ అందుకు పశ్చిమములో మన్న మరో కొండ యివి యీనాడు మన లక్ష్యాలుగా నుండెను. ఈ రెండు ప్రదేశాలను మనం ఆక్రమించుకో గల్గితే, కోహిమా ప్రాంతాన గల శత్రుసేనలను పూర్తిగా సంహరించే పని చాలా సుఖనగును

గస్టవులైను విచ్ఛిన్నమొనర్పు అలెగ్జాండర్ ప్రయత్నం

కొన్నిప్రాముఖ్యప్రదేశాలు మిత్రసేనల వశమైనవి

లండను, మే 14: లిరిలోయ ప్రాంతమున గస్టవులైనును విచ్ఛిన్నమొనర్చుటకై జెనరలు అలెగ్జాండరుగారి సేనలు ప్రారంభించిన దనియు, శత్రుప్రతిఘటన అధికముగనున్నను మిత్రసేనలు దాదాపు ఒకప్రాంతము ముందుకు చొచ్చుకొని పోయి కొన్ని ప్రాముఖ్య ప్రదేశముల స్వాధీనపరచుకొన్నట్లు అధికార ప్రకటన గావింప బడెను

ప్రాముఖ్య స్థలాల స్వాధీనం

రాబిడోనోకు దక్షిణపడమటిదిక్కున నాలుగు మైళ్లు పొడువుగల ప్రదేశములో ఏర్పరచుకొనిన స్థావరమునుండి మిత్రసేనలు ముందుకు నడచి పనాకియోగ్రామం చేరినవి. ఎడమ గారిగ్లియానో ప్రాంతాన పర్వతశ్రేణులమీదనున్న రహదారిని ఫ్రెంచి సైనికులు మాంటిమోను స్వాధీనపరచుకొనిరి. ఈ ప్రాంతంలో ఇంకను రకొండ ప్రదేశాలు మిత్రసేనల వశమైనవి.

కాసిల్‌పోర్టు ఆక్రమణ

గారిగ్లియానో ప్రాంతాన జర్మనుల ప్రధానస్థానికకేంద్రమగు కాసిల్‌పోర్టు నగరము నుకి కొందు నగరాలు ఫ్రెంచిసైనికుల వశమైనవి. గారిగ్లియానో ప్రాంతంలో మిత్రసేనలకు అంతే విజయం కలిగిన దనియును, జర్మనీసేనలు కాసిల్‌పోర్టును ఖాళీచేసిన దనియు జర్మనీ అధికారులు అంగీకరించుచున్నారు. 300 మంది శత్రుసైనికులు జైదీలుగ పట్టబడిరి.

భారత సైనికులు నిన్నటదినం రాబిడోనకు తూర్పుదిక్కున నున్న పాన్ అంజెలో నగరాన్ని ఆక్రమించుకొని దిగ్విజయంగా నగరంపై దాడి నడచుచున్నట్లు అధికారప్రకటన గావింపబడినది. ఈ విధంగ భారతసైనికులు కూడ గస్టవులైను విచ్ఛిన్నమునకు తోడ్పడుచున్నారు.

పంచమసైన్య విజయం

బ్రిటిషువారి అయిదవ సైన్యం ఇంటర్నా నుండి కాసినోకు పోవుమార్గమునందున్న సాంటరూలియా ఇన్ ఫంటి గ్రామాన్ని ఆక్రమించుకొనినది ఈ విజయంవల్ల సైనిక ప్రాముఖ్యముగల ఈ రోడుమార్గము మిత్రసేనల వశమైనట్లు పరిగణింపవచ్చును.

కాసినోప్రాంతాన ఉభయ సేనలకు భయంకరమగు పోరాటం సాగుచున్నది. గాలి నుమ్మటములద్వారా జర్మనులు సేనలకు దింపిన పర్యాయములు తిరుగుదాడులు జరిపి కాసినోకు పశ్చిమాగ నేమాంటి ప్రాంతానయుద్ధం మరింత తీవ్రంగవున్నది.

ఘటిస్తున్నాడు. శత్రువు రహస్య స్థలాల్లో పారుపెట్టియున్న మరఫిరంగుల మీదే చాలావరకు ఆధారపడుచున్నాడు. పెద్ద ఫిరంగులు యితర శతఘ్నులు శత్రువు అంతగా వాడుటలేదు. కొంత మనచేతుల్లో, కొంత శత్రుచేతుల్లో గల యీ కొండలపోయే మార్గాలలో శత్రువు మంగుగనులు నాటినందున మన టాంకుల యుద్ధచర్యలకు నిన్నటిరోజున కొద్దిగా ఆటంకమేర్పడెను. మనసేనలు నిన్నరాత్రి యంతయు, కొత్తగా పట్టుకొన్న ప్రదేశాలను దిట్టపరుచుటయందును శత్రువు నాటిన మందుగనులు తీసివేయుట యందును నిమగ్నమైయుండెను.

నాగాగ్రామంలో మిత్రసేనలు

ఈ లోగా కోహిమా దక్షిణదిశనుండి నడుస్తున్న మనసేనలు ఒక నాగాగ్రామంలో బలమైన స్థావరము ఏర్పరచుకో గలిగి

(2-వ పేజీ చూడుడు)



కాంగ్రెస్‌తో రాజీపడండి

ప్రభుత్వమునకు సి. ఆర్. రెడ్డిగారి హెచ్చరిక

అధికారము భారతీయుల పరమగునట్లు క్రిప్సుసూచనల మార్చమని బ్రిటన్‌కు సలహా

చిత్తూరు, మే 14:

"చరిత్రలో పగసాధించాలనే పట్టుదలకు స్థానం లేదు. శత్రువుతోనైనా రాజీచేసుకోక తప్పదు. జర్మనీ, జపానులకంటే ఘోరమైన శత్రువు గాదు కాంగ్రెసు. ఈ కారణంచేతనే నేను క్రిందటి జూలైనుంచీ కాంగ్రెసునాయకులను విడుదల చేయవలసిందని కోరుతూవున్నాను." అంటూ ఆంధ్రవిశ్వవిద్యాలయోపాధ్యక్షులు సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల పరిశీలించుచూ ఒక దీర్ఘ ప్రకటనను చేసినారు.

"రెండవరంగం కనుచూపులో వున్నా మన ప్రభుత్వమునకు ప్రస్తుతదృష్టి తప్ప, అంతకంటె ఉత్తమమైన రెండవచూపు లేకపోవడం శోచనీయం. తన విధానము వలన దేశములో కల్గించుచున్న విషాద ఘట్టములను కనుగొనుట లేదు. రెండు సంవత్సరముల క్రితము కాంగ్రెసు క్విట్ ఇండియా ఉద్యమమును ప్రారంభించినపుడు, ప్రభుత్వమౌదాస్యమును అణచుటకు తీసుకొనిన కఠిన చర్యల నన్నింటినీ నేను సమర్థించినాను. అట్టి విధానానుసరం, ఎన్నడో గతించినది. ఆనాటి కాఠిన్యం, నేడు సామ్రాజ్య, జాతీయరహంకారాధిపత్యములుగ కన్పించుచున్నవి. వరుసగ చేస్తూవచ్చిన తప్పులవలన తప్పులవల్ల పోయిన ప్రతిష్ఠా, బలములు కాంగ్రెసు తిరిగి చాలవరకు పొందినది. రక్తస్రావమౌతున్న పాపములు కొట్టుకుపోలేవా?" అని సర్ రెడ్డిగారు ప్రశ్నించుచున్నారు.

నేటివిధానం మారాలి

ప్రస్తుత విధానము మార్పు చెందవలయునని సర్ సి. ఆర్. రెడ్డిగారు ఇలా అంటున్నారు: "భారతదేశమునందు జరిగిన అన్ని ఎన్నికల ఫలితములు కాంగ్రెసుకే అనుకూలముగ కలిగినవి. కొన్ని జిల్లాబోర్డులకు ఎన్నికలు జరుగుతవని మదరాసు ప్రభుత్వము ప్రకటించినది. కాని, కాంగ్రెసువారు, కాంగ్రెసు అభిమానులు పోటీచేయుదురని తెలుసుకొనిన వెంటనే తమ పలుకుల తామె దిగమ్రింగి అధికారులు నామినేషను బోర్డులపై నాధారపడిరి. కాంగ్రెస్ పలుకుబడి గుర్తించి ప్రభుత్వమువారు పూర్తిగ తెలియుదు. కాని ఇంకకంటె చెడుపనేమియులేదు ప్రభుత్వ భావనయు యుద్ధమర్మము. ప్రజలు తమ శక్తిని చూపగల, ప్రభుత్వంపై పోత్తిడి తేగల స్థితిలోలేరు. నిజమే, కాని ఆ కారణ

4 వ పేజీ చూడుడు

టూరింగ్ టాకీసెట్టు అమ్మకము

ఇపుడు (క్లోజ్ పేట) (M. S) లో పనిచేయుచున్న ఒక టూరింగ్ టాకీ సెట్టు పూర్తిగా 10 బి. హెచ్. పి. పెట్రోల్ ఇంజను 41 యాంపి-డైనమో ఆర్. సి. ఏ. పి. జి. 86 నూడల్ మెషిన్, హై ఫిడెలిటి యాంప్లిఫయర్, కన్‌వర్టర్, స్పీకర్లు, రెసిస్టెన్సు, పూర్తి వైరింగ్, 5 సిన్సు ఆర్క్ యంత్రములు, గ్యాలరి, కుర్చీలు, యింజిన్ & ఆఫీసు డేరాలు, క్యాబిన్ టికెట్ ఆఫీసు, పెట్రోమాక్సులైట్లు, బ్యాండు పనిముట్లు, శిబ్బంచీల యూనిఫారము, ఆధునికమైన యినప జంట్‌స్థంభములు డేరా 110 × 60 అ॥లది మొదలైనవాటితో అమ్మబడును. కావలసినవారు, వచ్చి చూచుకొనవచ్చును. లేదా మాకు వ్రాసికొనవచ్చును.

JOS K. VERGESS,
Bloomfield, Trichur (C. S.)

నోటీసు

ఆర్బిట్రేటరు నియామకము

మద్రాసు పౌన్ ప్లాన్‌గు అక్టు 1920

రూల్సుయొక్క 52 వ రూలు ననుసరించి ఆర్బిట్రేటరు నియామకము గురించి యిందు మూలమున యావన్మందికి తెలియజేయడమైనది. ఇందులో వివరించిన యేర్పాటుకు 21-4-44 జి. ఓ. Ms. 1143 ప్రకారము ఆర్బిట్రేటరుగా నియమింపబడిన నేను 7-5-44 నుండి నా యుద్యోగపుపనిని చేయుచున్నాను. ఆఫీసు మద్రాసు కార్పొరేషన్ యొక్క రిపన్ బిల్డింగ్సులో 2 వ అంతస్తునందు తెరవబడియున్నది. ఉత్తరప్రత్యుత్తరములన్నియు సదరు అడ్రసుకు వ్రాయవలెను. మద్రాసు సిటీ, సుంగంబాకం సెంట్రల్ యేరియా పౌన్ ప్లాన్‌గ్ స్కీము నకు యీ నోటీసు సంబంధించియున్నది.

మద్రాసు 27-4-44 } ఎ. కృష్ణయ్య, ఆర్బిట్రేటరు.

పౌన్ ప్లాన్‌గ్ స్కీము (మద్రాసు సిటీ)

ప్రకటన

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

మద్రాసు సెంట్రల్‌లో 1-6-44 మొదలు 31-5-45 వరకు సైకిల్ స్టాండ్ వద్ద ఫీజులు వసూలుచేసికొనుటకు టెండరులు

మద్రాసు సెంట్రల్ స్టేషన్‌లో

సైకిల్ స్టాండు వద్ద 1-6-44 మొదలు 31-5-45 వరకు ఒక సంవత్సరమునకు ఫీజులు వసూలుచేసికొనుటకు సీలు టెండర్లు కావలెను.

ఒకరోజుకుగాని రోజులో భాగమునకుగాని సైకిలు 1 కి అరుపైసలు కంటె యెక్కువ ఫీజు వసూలు చేయగూడదు. కంట్రాక్టరు దానికంటె తక్కువగా వసూలుచేయవచ్చును.

టెండరు వరతులు ఫారములు మద్రాసు సెంట్రల్ స్టేషన్‌లో స్టేషన్ సూపరింటెండెంటు వద్దగాని, రాయపురంలోని డిస్ట్రిక్టు ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు (ట్రాఫిక్) వద్దగాని, మద్రాసు జనరల్ ఆఫీసులలో చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు వద్దగాని దొరకును.

టెండరులు, మద్రాసు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే జనరల్ ఆఫీసులలోని చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు గారికి 22-5-44 సోమవారము మ॥ 12 గంటలకు మించకుండా చేరునట్లుపంపుకొనవలెను. దాని తరువాత చేరిన టెండర్లు అంగీకరింపబడవు.

స్వస్తిక్ ఆయిల్ మిల్సు, లిమిటెడ్.
వాడాల, బొంబాయి 15.
సేల్సుడిపో: 158 బి, బ్రాడ్వే, మద్రాసు.

పాలసుగంధితైలం

సమస్తమహాము, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు. కీళ్లనొప్పులు మొదలగువాటిని ఖండించుటలో వజ్రాయుధం
20 తు॥ డబ్బి రు. 1-12-0 వి. పి. రు. 0-9-0.
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.
ముదరాసు ప్రాంతం:—వీ, సిరుమొదలివీధి, జార్జిటౌన్, పెద్దిట్టి టాకీస్ ఎదురుగ.

గంటల పంచాంగం

తారణ సం॥ వైశాఖ బ॥ నవమి 1944 సం॥ మే 16 మంగళవారం

మ॥ న రా 12-45 శతభి రా 11 36 వర్జ్యం ఉ 7-58 మొ 5-34 కు.

బ॥ దశమి మే 17 బుధవారం

బు॥ ద రా 10-16 పూభా రా 9-55 శేష ఉ 7-2 కు వర్జ్యం లేదు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ వైశాఖ బ॥ నవమి మంగళవారము

కృష్ణా, గుంటూరులలో ధాన్యపు ధరలు

గుంటూరుజిల్లా అధికారులు, ఎట్టకేలకు ధాన్యపు ధరల సవరించుట ముదావహము. జిల్లా కలెక్టరు ప్రకటించిన కొత్త నిర్ణయము ప్రకారము, వర్తకులు ఇకమీద 166 పౌనుల ధాన్యపు బస్తా 1-కిరకమును బట్టి, రు 11-9-7 నుండి రు 11-15-9 ల వరకును వెల యొసగి కొనవచ్చును. ఇదివరకు అధికారులు నిర్ణయించిన గరిష్ట ధరల నాక్షేపించిన రైతులు బస్తా 1-కి 12/- లైనను కనీసపు వెల యుండవలెనని కోరియుండిరి. దీనికిని ఇపుడు కలెక్టరు నిర్ణయించిన గరిష్టధరకును కొంత భేద మున్నను అది స్వల్పము. అందుచే, కలెక్టరుగా రిపుడు నిర్ణయించిన గరిష్టధర, మధ్య వర్తకులచే తగ్గింపబడకుండ పూర్తిగ రైతులకు అందుచో, రైతుల అలజడిని చాలవరకు తగ్గించవచ్చును.

ఈధాన్యపు గరిష్టధరతో బాటు గుంటూరు కలెక్టరు, బియ్యపు ధరనుగూడ మణుగు బస్తా 1 కి కొన్ని అణాలవంతున హెచ్చించెను. ఇదివరకు నిర్ణయింపబడిన గరిష్ట ధరలయందు, బియ్యపు రేటునకును, ధాన్యపు రేటునకును గల వ్యత్యాస మధికముగ నున్నదనియు, బియ్యపురేటునం దెక్కువమార్పు చేయకయే, మధ్యవర్తకుల ఖర్చులను లాభములను పరిమిత మొనర్చుచో, - ప్రజలకు బియ్యమును సరసమగు వెలలకు సప్లయిచేయుట కష్టముగాదనియు రైతు ప్రతినిధులు నిరూపించిరి. గుంటూరు కలెక్టరు బియ్యమునకు కొత్త గరిష్టధరల నిర్ణయించినపు డీవిషయమును పరిశీలించియే యుండునని తలంచెదము.

కాని కృష్ణాజిల్లాయందలి అధికారులం దీవిషయమున నింకను కదలిక గనుపించకుండుట, విచిత్రముగ నున్నది. బెజవాడయందు బియ్యపు వర్తక ప్రముఖు: గు శ్రీ ఆలపాటి కుటుంబరావు గారిసందర్భమున కావించిన ప్రకటనయందు జిల్లా అధికారులు ధాన్యము బస్తా 1-కి రు 10-4-0 చొప్పున నిర్ణయించిన రేటు, ఎంత అసమంజసముగనున్నదో వివరించియుండిరి. ఇంతవరకును ఆ ప్రాంతములలో ధాన్యమునకు బస్తా 1-కి రు 11-12-0 లు, రు 12/- లు ధరలమలులో నున్నది. ఆ ధరలకు సరకు కొనిన వర్తకులు, రు 10-4-0 రూపాయల కంట్రోలు రేటున కేటుల విక్రయింప గలరు. దీనివలన వచ్చు నష్టము నెవరు భరించెదరు? పంట రోజులలోనే పైధరలు గల సరకును, కొంత కాలము నిలువ జేసి, తరుగుల భరించి, సమ్మట తక్కువ రేటునకు తమధాన్యమును విక్రయించుకొనుటకు రైతు లెటుల అంగీకరింతురు? ఈ విషయములను జిల్లా అధికారు లేమాత్రమాలోచించి నటులేకన్పింపదు.

పొరుగుననున్న గుంటూరు జిల్లాయందు ధాన్యపు గరిష్ట ధరబస్తా 1-కి 11-9-7, 11-15-9 లకు హెచ్చింపబడినపిదప గూడ కృష్ణాజిల్లాయందింకను రు 10-6-0 ల కంట్రోలు ధరల నమలుపరుప దలచుటకంటె హాస్యాస్పదముండదు. కృష్ణానదికి ఆవలి తీరమునకును, ఈవలి తీరమునకును ధరలయందిట్టి వ్యత్యాసము విపరీతము. కృష్ణాజిల్లా అధికారులు ఈవిషయమును గమనించి, వెంటనే తమ జిల్లాలోని గరిష్టధరల సవరించి, రైతులయందును వర్తకులందును వ్యాపించియున్న అలజడిని తొలగించి ప్రజల కష్టముల నివారించెదరని నమ్మెదము. రైతులు సూచించినట్లు, మధ్యవర్తకుల అనవసర ఖర్చులను తగ్గించి లాభముల గూడ పరిమితమొనర్చుచో, ప్రజలకు గావలసిన బియ్యమును, ఇప్పటికంటె ఎక్కువ వెలలు చెల్లించుకొనవలసిన అవసరము లేకుండగనే అందజేయవచ్చును.

లండన్ పత్రిక సూచన

1 వ పేజీ తరువాయి

రెండవదశ: వివిధపక్షాల మధ్య ఒడంబడిక కుదిరినట్లయితే, పేవెల్ కార్యక్రమంలో రెండవదశ విధానం పుండాలన్నది మహాత్ముని అభిమతం కాబట్టి, గాంధీజీయే ఈఖూమ నివారణసంఘకార్యక్రమాన్ని నడపవచ్చు. త్వరలోనే ప్రారంభం కావడానికి వీలున్నది. భారతదేశ ప్రభుత్వాన్ని తాత్కాలికంగా జాతీయ విధానంపై నడపడానికి అవకాశం ఈ రెండవ దశలోనే ఏర్పడుతుంది. భారతదేశ రక్షణపైనే ఆ జాతీయప్రభుత్వం తనదృష్టిని కేంద్రీకరిస్తుంది. యుద్ధానంతరం స్వతంత్ర భారతదేశానికి వర్తించే రాజ్యాంగాన్ని తయారు చేయడానికి ఒక సంఘాన్ని సైతం ఏర్పాటు చేయవచ్చు. బొంబాయి పారిశ్రామికవేత్తలు తయారుచేసిన 15 సంవత్సరాల ప్రణాళికనుజాతీయస్వాతంత్ర్యవిధాన కార్యాచరణలోకి దించడానికి ఆర్థిక సంస్థనూ నియమించడానికిగూడా వీలున్నది

అధినివేశ ప్రతిపత్తికోసం నేడు సంతృప్తిపడరు

ఈ కార్యక్రమ నిర్వహణానికి చెందిన రెండు దేశాలలోను ప్రతిష్ఠ, సుహృద్భావం గల భారతీయులను ఆహ్వానించడం జరుగుతుంది. ఆర్థిక సమాలోచనంలో పారిశ్రామికవేత్తలు, రాజకీయవేత్తలు, భారత ఆర్థిక పరిస్థితి అవగాహన చేసుకున్న సర్ జార్జి షూస్టరు మొదలైన నిష్పక్షపాత రాజకీయ ప్రముఖులు పాల్గొనడానికి వీలుంటుంది. వేవెల్ ప్రభువు ఇల్లాంటి కార్యక్రమాన్ని అవలంబించినట్లయితే, తప్పక విఫలమవుతుందని నిరాశావాదులు కొందరు అంటే అవచ్చు. ముస్లిములకు స్వపరిపాలనాధికారం వుంటుందనే పక్షంలో హిందువులకు-ముస్లిములకు మధ్య ఏకాభిప్రాయసేకు దరక పోవచ్చునని. సోషలిస్టు రాజకీయ వర్గాలవారికి, ప్రముఖ వ్యాపార పారిశ్రామిక వేత్తలకూ మధ్య పొత్తు కుదరదనీ అంటేఅనవచ్చు. నిరంకుశాధికారాన్ని కోరేవారికీ, ప్రజాస్వామ్య విధానాన్ని అభిలషించే వారికీ మధ్య భేదాభిప్రాయాలు ఉటా యనుకోవచ్చు. భారతీయులు అధినివేశ ప్రతిపత్తితో సంతృప్తిపడి వూరుకునే రోజులు గడచిపోయినవని కొందరు వాదించవచ్చు.

"నేను పైనచెప్పిన అంశాలన్నీ ఐతే, గియితే అసౌకర్యం మరచిపోవచ్చు. భారతదేశంలో ఏదో ఒక రకమైన పాకిస్థాన్ అవసరమైన స్థితి నిపిస్తుంది. భారతదేశ ఐకమత్యానికి ఏ విధమైన భంగం వాటిల్లకుండా పాకిస్తానును ప్రవేశపెట్టడానికి వీలుంటుందా? భారతదేశ ప్రస్తుత రాజకీయ రంగంలో కప్పదాటులు సైతం ద్యోతకమవుతున్నవి.

"ఏ పేరో ప్రమాదాలు వున్నవని గుర్తించి చేతులు ముడిచిపెట్టుకు కూర్చోడానికి వీల్లేదు. దీర్ఘదృష్టిలోపంగానీ, తికమకగానీ ఏదో ఒక రకమైన కష్టం జరగుతుంది. కాబట్టే, పైన సూచించిన పద్ధతులపై ఒక కార్యక్రమాన్ని అనుసరించడం తప్ప గత్యంతరం లేదని అనుకోవలసివస్తుంది."

బెంగాలు ఎడ్యుకేషను బిల్లుకు అసమ్మతి

హిందువులకు ప్రత్యేకబోర్డు వుండవలెను సూచన

కలకత్తా, మే 14:

బెంగాలు సెకండరీ ఎడ్యుకేషనుబిలు పట్ల అసమ్మతి తెలుపుటకుగాను ఇండియా ప్రభుత్వ మాజీవాణిజ్య శాఖ సభ్యుడగు శ్రీ ఎన్. ఆర్. సర్కారుగారి అధ్యక్షతను జరిగిన మహాసభ నేడు సమాప్తమయ్యెను. సభవారేకగ్రీవముగా ఈక్రింది తీర్మానము గావించిరి: "స్వతంత్రమైన సెకండరీ ఎడ్యుకేషనుబోర్డు నొకదాని నేర్పరుపవలెను. ఈ బోర్డు నిర్మాణము కేవలము విద్యావిభాగ సూత్రములపై నాధారపడి యుండవలెను గాని మత వివక్షతపై నాధారపడి యుండరాదు. అన్ని మతముల వారు, సంఘముల వారు వర్ణముల వారు దానిలో చేరు అవకాశ ముండవలెను. ఈబోర్డును ప్రభుత్వయువారంగీకరించని యెడల హిందువులకును, హిందువులబోర్డులో చేర నిష్టపడు యితర సంఘములవారికిని ప్రత్యేక సెకండరీ ఎడ్యుకేషనుబోర్డు నొకదాని నేర్పరుపవలెను." అ. ప్రె.

బర్మాయుద్ధం

1వ పేజీ తరువాయి

నది. ప్రస్తుతంకొహిమారంగంలో ప్రెపరీ కొండమాత్రం శత్రువుయొక్క బలమైనశిబిరముగా నుంటున్నది. ఇతరప్రదేశాలలో శత్రువుస్థానాలు ఒకటికొకటి వేరైపోయి సప్లయిలు చేరవేయుటకు వీలులేకున్నది. ఇట్టిస్థితిలో శత్రువు అచ్చే యెక్కువకాలం అక్కడ నిలవలేడు శత్రువు అక్కడనుండి బయటికి వచ్చుటకు యత్నించకపోతే తిండిలేక కరణాగతి వేడకతప్పదు.

1313 జపానుసైనికులు కొహిమాలో మరణించిరి

కొహిమాప్రాంతంలో ప్రస్తుత పోరాటం ప్రారంభమైన నాటినుంచి యిప్పటి వరకు అనగా మే 4 నుండి 11 వ తేదీ వరకు 1313 జపానుసైనికులు హతులైరి. ఏప్రేలు 4 మొదలు యిప్పటి వరకు మొత్తంమీద 2066మంది చనిపోయినారు.

ఆగ్నేయ ఆసియాసైనిక కార్యాలయ ప్రకటన

సింహళం, మే 14:

మిత్రసేనలు టాంకుల సహాయ్యంతో వోగాంగునది యిరువైపులా బలమైన శత్రు నిరోధమును జయించి పురోగమించెనని నేటి ఆగ్నేయ ఆసియా సైనిక కార్యాలయ ప్రకటన దెలుపుతోంది. ఆనదికి పశ్చిమమున వైనాసేనలు మలాకాంగుపు దక్షిణముగా దెబ్బతీస్తున్నయి. తూర్పుభాగమున మాన్పివ్ అనుచోటికి 1 మైలు ఉత్తరంగా వుండే టూరంగ్యాంగును వైనాసేనలు చుట్టుముట్టుతున్నవి. ఆసేనలు వాలావద్ద ఒక ఉన్నత స్థలమును కూడా ఆక్రమించినయి. ఫోర్టు హెట్టు లోయలో మనసైనికులు, ట్యాంగుజన్, పోప్ జన్ ల మధ్య శత్రు సప్లయి మార్గాలను చీకాకు పరుస్తున్నారు.

ఆసాం రంగం

కొహిమాకు సైరతిగా ఒక మైలు దూరంలోనుండే కొండను పట్టుకొనేందుకు మే 12 వ తేదీని యుద్ధచర్యలు సాగెను. శత్రువునాటిన మందుగుండులను తుడిచివేసిన మీదట మనటాంకులు శత్రుస్థావరాల నిర్మూల కార్యమును కొనసాగించెను. అనేక జపాను సైనికులు హతులైరి. మన పహారాదళాలు కొహిమాకు ఉత్తరమున ఈశాన్యమున కొన్నిమైళ్ల దూరములో శత్రుదళాలతో సంఘర్షించాయి. ఆగ్నేయ భాగమునకూడా శత్రుసేనతో సంఘర్షణ జరిగెను.

బిషన్‌పూరుకు సమీపమున మనసేనలు పోట్సాంగ్ బంగ్రామ ఆక్రమణను పూర్తి చేసినవి. ఆగ్రామం ఆగ్నేయమొనమాత్రం శత్రు స్వాధీనంలోనే ఉంది. బిషన్‌పూరుకు దక్షిణముగా శత్రువు మనపై జరిపిన దాడులను మనవారు భీకరముగా పోరాడి తిరుగగొట్టగల్గిరి.

పాలెల్ ఆగ్నేయమున శత్రుపోటు

పాలెల్ ఆగ్నేయమున రోడు ఉపరి భాగమునగల మన స్థావరాలపైకి శత్రువు మళ్లీ పోటు ప్రారంభించెను. ఒక ముఖ్య ప్రదేశము కొన్నిమారులు చేతులు మారి తుదకు యిప్పుడు మన చేతిలో నున్నది.

అరకాన్ రంగంలో కొద్ది పహారా చర్యలు స్వల్ప శత్రుదాడులు మాత్రమే జరిగెను. మన శతఘ్నులు చురుకుగా పని చేశాయి. హరికేన్ విమానాలు తీవ్ర దాడులు సాగించి టిండిరోడు లోయలోంగ్‌బాంగ్ ప్రాంతాల శత్రుసప్లయిలకు విశేషనష్టం కలిగించినవి. కలడాను, పశ్చిమోత్తర బర్మా ప్రాంతాలలోని శత్రు లక్ష్యాలు, పటవలు, వంతెనలు, మందుగోదీలు విశేషముగా నాశం గావింపబడెను. అ. ప్రె.

భీకర యుద్ధాలు ముందున్నాయి

రెడ్‌స్టార్ ప్రకటన

జర్మనులకు టాంకులసంఖ్యతగ్గెనా?

మాస్కో, మే 14:

సోవియటు అనుబంధ ప్రకటన యొకటి ఇలా తెలుపుచున్నది. స్టానిస్లావోకు ఆగ్నేయముగా జర్మనులు టాంకుల సహాయంతో ఆ గ్రామంమీదికి రెండు పర్యాయములు జరిపినదాడులను సోవియటు శతఘ్ని దళాలు తిరగగొట్టెను. టిలాస్పోలు వాయవ్యమున సోవియటు రక్షణలపై దెబ్బతీయుటకు అనేకసార్లు శత్రువుగావించిన ప్రయత్నములు కూడా మన సేనలు భగ్నమొనర్చెను. మన రక్షణశ్రేణికి సమీపముగా మనవారు శత్రువును రాని వ్వలేదు. ఒకశత్రుదళము పూర్తిగా తుడిచివేయబడెను. 11 శత్రుటాంకులు నాశమైనవి. బాల్టిక్ నాకాదళపు విమానాలు కోటాలా రేవులో ఒక 2000 టన్నుల శత్రునావను ముంచి మరో దానిని దెబ్బతీశెను. నార్వా అఖాతంలో సోవియటు విమానాలు ఒక శత్రు కోస్తా పహారానావను, మరో పడవను ముంచెను. నల్లసముద్రంలో నిరవ్యను యుద్ధనావలు విమానాలు ప్రేలటన్నులబరువుగల రెండు శత్రువానా నావలను, మరి మూడు చిన్ననావలను రుమేనియా కోస్తావద్ద ముంచివేసెను.

జర్మనీకి టాంకులకొరత

మాస్కో, మే 14:

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాస్తున్నాడు. తూర్పురంగములో యుద్ధం విషమదశను సమీపిస్తున్న యీ సమయమున జర్మనీకి బహుశాటాంకులబలము తక్కువగా నున్నట్లు తోచుచున్నది యుద్ధగతివిషయమై సోవియటు పత్రికలు నిబ్బరము కనపరుచుచున్ననూ భీకర యుద్ధాలు యింకా ముందున్నవనే విషయములో సందేహం లేదని రెడ్‌స్టార్ పత్రిక మాత్రం ప్రకటించి యున్నది జర్మనులు తమ యుద్ధసామగ్రిని కడుజాగ్రత్తతో అతి తక్కువగా వాడుచున్నారని యుద్ధరంగంనుండి వచ్చిన వార్తలు నేడు సూచిస్తున్నది. ఇటీవల జర్మనుసేనల ఉపసంహరణలో వారు విశేషముగా టాంకులను నష్టపడ్డారు. ఆ కారణంవల్ల శత్రుసేనానులు తమ వ్యూహాలను కొంత సర్దుకోవలసి వచ్చింది

క్రైమియానుండి శత్రుసేనఖాళీ

క్రైమియాలోని తుది జర్మను రుమేనియను సేనలు నిన్నటిరోజున పూర్తిగా ప్రధాన భూభాగమునకు మార్చివేయబడ్డవనియు, సెబాస్టపోలు వద్ద నుండిన జర్మనుసేనలు మరో రక్షణశ్రేణికి గత ఏప్రేలులో మారినవనియు ఒక ప్రకటన తెలుపుచున్నది. రాయిటరు.

లోయాంగుకు గాను పోరు

భీకర టాంకుయుద్ధం

చుంకింగు, మే 14:

లోయాంగుకుగాను జరుగుచున్న భీకర సమరంలో జపానువారు 200 టాంకులను ఉరికించియున్నారని శనివారం వైనీయ ప్రకటన దెలుపుచున్నది. నగర పరిసరములలో దక్షిణమున పశ్చిమమున మే 11 వ తేదీ రాత్రి యంతయు హోరాహోరీయుద్ధం సాగెను. మనసేనలు లోనికి దక్షిణతీరాన శత్రువు సేనలతో కలియబడినవి. ఉభయపక్షములకు అపారనష్టాలు కలిగెను. మీనా బహీ అను నగరమీద దాడిగావించిన శత్రుసేన మే 12 వ తేదీని ఆ నగరమును ప్రవేశించెను. పొలి మేరలలో యుద్ధం యింకా సాగుచున్నది.

నర్సుల మార్పు

వాషింగటను, మే 11:

వైనానుండి ఆసాముకు పంపబడిన అమెరికను సైనికుల పరిచర్యకై ఆసాములో నియమింపబడిన 9 గురు సైనికనర్సులదళ ఉద్యోగులను యిపుడు తిరిగి వైనాకు పంపివేసినట్లు అమెరికా యుద్ధశాఖ ప్రకటన దెలుపుచున్నది. (రాయిటరు.)

బరోడా దివానుకు సెలవు

త్రివేణినగరు, మే 14:

"సర్ వి. టి. కృష్ణమాచారిగారు బరోడా దివానుగిరికి ఎప్పుడు రాజీనామా నిచ్చి యుండలేదు. ఉద్యోగ విరమణకు ఉపక్రమణికగా సెలవు కోసంగవలసినదని మహారాజాగారిని కోరెను" అని యిప్పుడు కాశ్మీరములోనున్న బరోడా మహారాజు అంతరంగిక కార్యదర్శి ఒక ప్రకటనలో చెప్పుచున్నాడు:

బరోడా దివాను ఉద్యోగ విరమణమునకు ఉపక్రమణికగా సుదీర్ఘకాలము సర్ వి. టి. కృష్ణమాచారిగారికి సెలవొసంగిరి. బరోడా గెజెటులో ఒక ఉత్తరువు జారీచేయబడినది. అ. ప్రె

'రెండవరంగం వచ్చేస్తున్నది'

నాజీల భీతావహం

స్టాక్‌హోం, మే 14:

"మార్గన్ పైకింగెను" పత్రిక జర్మను విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు:

యూరప్‌పై మిత్రవిమానదాడులు విజృంభించి జరగడం రానున్న దండయాత్రకు అంకురార్పణ చర్యలేనని జర్మనులకు తెలిసిన విషయమే. గత ఖాన్నిరోజులుగా ఫ్రాన్సుపై జరుగుతున్న విమానదాడులపై ఖరిని జర్మనీలోని రాజకీయ, మిలిటరీవర్గాల వారు బహుశ్రద్ధాళువులై పరిశీలిస్తున్నారు. జర్మను రక్షణస్థానాలపై బ్రిటిషు అమెరికను విమానాలు దండయాత్ర సమయంలో మరీ పెద్దపెట్టున దాడులు జరుపుకలని కూడా నాజీవర్గాలకు తెలుసు. రెండవరంగం ప్రారంభమైనప్పుడు మిత్రపారాషూట్ దళాలను ఎదుర్కొనడానికి జర్మనీ జనరల్ స్టాబెంట్‌ను ప్రత్యేకాధికారిగా నియమించింది. ఇటలీలో ప్రారంభమైన మిత్రసేనల విజృంభణకుగూడా జర్మనులు అత్యధికప్రాధాన్యాన్ని ఇస్తున్నారు."

గాంధిజీ విడుదలలో ప్రభుత్వంవారి ఉద్దేశమేమిటి?

ఎ. సి. దత్తాగారి ప్రకటన

కలకత్తా, మే 11:

కేంద్రశాసనసభ డిప్యూటీ ప్రెసిడెంట్ అకిల్ చంద్రదత్తాగారు గాంధిజీ విడుదల ఆనుషంగికచరిత్రలో అతి ప్రధానమైన ఘట్టమని ఒక ప్రకటనద్వారా తెలియజేస్తున్నారు. ప్రకటనలోవున్న ఇతర విశేషాలు ఇవి: "గాంధిజీని విడుదల చేయడం ఎందుకు జరిగిందనే అంశం రాజకీయదృష్టిలో చాలా ముఖ్యమైనదే. దేశ ప్రతిష్ఠంభనను పరిష్కరిద్దామని ప్రభుత్వం త్రికరణశుద్ధిగా వాంఛించక పోయినట్లయితే, ఈవిడుదలవల్ల ప్రయోజనంలేదు ప్రభుత్వం మహాత్ముని విడుదలకు చెప్పిన కారణం ఇట్టి ఆశపెట్టుకోడానికి అవకాశం ఇవ్వడంలేదు. మౌలానా అబుల్ కలాం ఆజాద్, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, తదితరులు విడుదల కాలేదనే విషయాన్ని మరచిపోకూడదు.

గాంధిజీ విడుదల చాలా ప్రధానమైనదనీ, రాజకీయ ప్రతిష్ఠంభనకు నాంది ప్రస్తావనఅని కొన్నివర్గాలవారు అభిప్రాయపడుతున్నారు. ప్రజావాణికి యిది అఖండ విజయమని మరికొందరంటున్నారు. మహాత్ముణ్ని సెలలపాటు కారాగారంలో వుంచి, వ్రాణాపాయం సంభవించింది కాబట్టి ఇక గత్యంతరం లేదని తోచేవరకు విడుదల చేయ నిరాకరించడంకంటె ఘోరమైన అపచారం వున్నదా అని కూడా ప్రశ్నిస్తున్నారు.

గాంధిజీని విడుదల చేయడం మానవనాగరికతకే ఒక విజయమని ఒక నాయకుడు ఉద్ఘాటించాడు కదా, నెహ్రూ, తదితర నాయకులు ఇప్పటికీ కారాగార బద్ధులయేవున్నారే, అంచేత దీన్ని మానవనాగరికతావిజయంగా ఎలా భావించడమని కూడా ప్రశ్నిస్తున్నారు.

కాంగ్రెస్ నాయకులందరూ తిరుగుబాటుదారులనీ, నేరస్థులనీ ప్రభుత్వం భావిస్తున్నంతవరకూ పరిష్కారానికి ఏ మాత్రం అవకాశమైనా ఉన్నదా అని నా ప్రశ్న. ఇతర నాయకులను కూడా విడుదలచేస్తేనేగాని, ప్రభుత్వ వైఖరిని స్పష్టంగా అర్థంచేసుకోడానికి వీల్లేదు.

మహాత్ముని దీర్ఘాయురారోగ్యం కలుగుగాక అనీ, ప్రభుత్వం ఆయనతో సహకారం చేయుగాక అనీ ప్రార్థిద్దాము.

బొంబాయి ప్లీడరు

నష్టపడ్డవారికి అమెరికా రెడ్‌క్రాసు సహాయ్యం

వాషింగటను, మే 14:

బొంబాయిలో యిటీవల సంభవించిన ప్లేగుదు మూలమున నష్టపడ్డ వారిపట్ల సానుభూతిని చిన్నాయపడ్డవారికి, యిండ్లుగోల్పోయినవారికి సహాయం వాగ్దానం చేస్తూ అమెరికా రెడ్‌క్రాస్ సంఘము భారతీయ రెడ్‌క్రాస్ సంఘానికి ఏప్రేలు 30 వ తేదీన ఒక సందేశం అందచేసెనని యిక్కడ యీవాళ ప్రకటింపబడెను. ఏవిధమైన సహాయం యివ్వాలనే విషయం యింకా ఆలోచనలో నుండబట్టి నికర ఏర్పాట్లకు ఆలస్యమగుచున్నట్లు తెలుస్తున్నది.

(అమెరికన్ ప్రచారశాఖ)

వేవెలుతో బల్లూభాయి సంప్రదించెనా?

లండను, మే 10:

భారతరాజకీయాలలో ఏర్పడిన ప్రతిష్టంభనను తీర్చుటకు దిగుమతి విషయమై కొన్నివెలల క్రితమే బల్లూభాయి దేశాయి గారు వేవెలుప్రభువును కలసికొని సంభాషణల జరిపిరనియు, గాంధిగారి విడుదలలో వ్యక్తమైన ప్రభుత్వవిధానపు మార్పు వలన ఇది అంకురార్పణ యగునియు, గాంధిగారు విడుదలయువరకు ఈ పరిణామము అతిప్రాముఖ్యం యుంచబడెననియు బొంబాయి క్రొనికలు పత్రికా లండను విలేఖరి అప్పత్రికకు ఒకవార్త పంపెను.

ట్రాంవే ట్రాన్స్‌పోర్టు మహాసభ

మదరాసు, మే 15:

నెన్న సాయంకాలం రాయపేటలోని సై. యం. సి. ఎ. ఆవరణమున తిరుచునాపల్లి నాస్తిక్యులు శ్రీ యం. కల్యాణసుందరంగారి అధ్యక్షతను ట్రాంవే ట్రాన్స్‌పోర్టు మహాసభ జరిగినది. డాక్టరు సుబ్బరాయనుగారు సభ ప్రారంభోత్సవం జరిపిరి.

రెండవదినం జరిగిన సమావేశంలో గాంధిగారి విడుదలకు సంతోషమును వెలిబుచ్చుచు కాంగ్రెసు కార్యవర్గ సభ్యులనుకూడ ప్రభుత్వమువారు విడుదల చేయవలయుననియు నిర్బంధమునందున్న ట్రాంవేవర్కర్ల యూనియను కార్యదర్శి సోమసుందరంగారిని కూడ ప్రభుత్వంవారు విడుదల చేయవలయునని కోరుచు తీర్మానాలు గావింపబడెను.

ట్రాంవే కంపెనీవారి 105 ట్రాంబండ్లలో ప్రస్తుతం 70 మాత్రమే ఉపయోగింపబడుచు, మిగిలినవి చెడిపోయినందున వీటిని రిపేరు చేయుటకై తగు ఏర్పాటులు చేయవలయునని మరొక తీర్మానం గావింపబడెను.

నగరంలో ప్రయాణ సౌకర్యములను వృద్ధిచేయుటకు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ అను పేరుతో ఒక కంపెనీని స్థాపించుట ఉచితమని సూచిస్తూ మరొక తీర్మానం గావింపబడెను.

"ఆంధ్రమహిళ" ప్రారంభోత్సవం

చెన్నపురి ఆంధ్రమహిళాసభవారి తెలుగు పక్షపత్రిక "ఆంధ్ర మహిళ"కు నిన్న సాయంత్రం "ఫ్రీప్రెస్" పత్రికా సంపాదకులైన శ్రీ భాషా సుబ్బరావుగారి అధ్యక్షతకింద మైలాపూరులోని క్లబ్బు భవనంలో ప్రారంభోత్సవం జరిగింది. నగరంలోని పత్రికాప్రతినిధులు, సంపాదకులు చాలామంది హాజరైనారు. పత్రికా నిర్వహణం కష్టసాధ్యమైనవిషయ మనీ, దుర్గాబాయమ్మగారు కడుసమర్థురాలు కాబట్టి "ఆంధ్రమహిళ" జయప్రదంగా నిర్వహింపబడి, ఉన్నతస్థానాన్ని అలంకరిస్తుందని తాను ఆశిస్తున్నాననీ శ్రీ సుబ్బరావుగారు చెప్పారు. ఈ కొత్త పత్రికను ఆశీర్వదిస్తూ చాలా మంది ప్రముఖులు ప్రసంగించారు.

మద్రాసు విశ్వవిద్యాలయం పరీక్షా ఫలితాలు

రేపు మధ్యాహ్నం ఈ దిగువ చేర్కొనబడిన పరీక్షల ఫలితములు సెనేటు హాలులో ప్రకటింపబడును:—

(1) బి. ఎ మూడవపార్టు.
(2) బి యస్. సి. మొదటిపార్టు.
(3) బి. యస్. సి. (హానర్సు) రెండవ పార్టు
(4) యల్. టి.
(5) బి. యస్. సి. (అగ్రికల్చరు).
(6) ఓరియంటలు టైటిల్సు.
(7) బి. ఒ. యల్. పార్టునూరు.
(8) సంగీతం డిప్లొమా పరీక్షలు.
(9) లైబ్రెరియను డిప్లొమా పరీక్షలు.

వివాహము

మద్రాసు ఎనామెల్ వర్క్సులిమిటెడ్ స్థాపకులను మానేజింగు డైరెక్టరు అగు శ్రీ పురం ప్రకాశరావుగారు 11 వ తేదిన కేసరి పాఠశాల భవనమున తన కుమార్తె సౌభాగ్యవతి రత్నాకుమారిని శ్రీ గర్లె సత్యనారాయణగారి కొమారుడు చి॥ శ్రీ రంగనాయకులుగారి కిచ్చి అతివైభవంగ వివాహమహోత్సవం జరిపిరి. వివాహసందర్భమున నిన్న సాయంకాలము అల్పాహారపు విందు జరిగినది. శ్రీ అరియకుడి రామానుజయ్యంగారు (

నల్లచర్మాన్ని అందవర్ణటకు శాస్త్రీయప్రక్రియ

"ఫ్లోరోజోన్"సహాయంతో, అందరు చూచిమెచ్చుకొనే ముద్దులొలుకు ముఖారవిందాన్ని పొందవచ్చును. ఇది మురికిని పోగొట్టటానికి శాస్త్రీయంగా తయారుచేయబడ్డది. అనేక సంవత్సరాల పరిశోధనా ఫలితం. ఇందులో ఓజోన్, అమ్మోనిక్సిన్ ద్రవ్యాలు కలిసినవి. ఇవి చర్మములోనికి చొచ్చుకొనిపోయి అచట చర్మవర్ణములకు ఆధార భూతములైన రంధ్రములపై పనిచేయును. "ఫ్లోరోజోన్" చర్మమును పోషించి, మొటిమలు, మచ్చలు మొదలైన వాటిని పారద్రోలును. దాన్ని వాడటం చాల సులభం. ఏమీ హాని చేయదు. ఒక సీసాతెచ్చి వాడుకుంటే, త్వరలోనే మీ శరీర మార్పుకు మీరే ఆశ్చర్యపోతారు. పూర్తిమోతాదు ఒక సీసా రు 4/-. "ఫ్లోరోజోన్" యిపుడు నవనీతంగా కూడ దొరుకుతుంది. బుడ్డి రు.5/4.

FLORY LTD.,
P. Box No. 875, Bombay.
చెన్నరాజధానికి డిస్ట్రిబ్యూటర్లు:-
సౌత్ ఇండియా ఏజన్సీలు:
117, ఆర్మీనియన్ వీధి,
మద్రాసు.

కుష్ఠు, బొల్లివ్రణగైరా
మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటి చికిత్స: క్యాటలాగు ఉచితము. జి.వి.రెడ్డి, ప్రొప్రయిటరు, బి.రెడ్డి&కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

శ్రీమదాంధ్ర ఆనంద రామాయణం

బెజవాడలో గ్రంథ ఆవిష్కరణసభ

మే 12: ప్రసిద్ధ కవులను శ్రీయుత సోమరాజు వేంకటసుబ్బరాయకవిగారిచే రచించబడిన (ఆంధ్రీకరణము) శ్రీమదాంధ్ర ఆనందరామాయణ గ్రంథ ఆవిష్కరణ మహోత్సవసభ నగర గ్రంథాలయసంఘ యాజమాన్యమున నిన్న శ్రీరామమోహన గ్రంథాలయమున జరిగెను. చాలమంది పండితులు, కవులు, సభకు వచ్చిరి. సభకు రామాయణసుధాసాగర అభినవవాల్మీకి బ్రహ్మశ్రీ ములుకుట్ల నరసింహశాస్త్రులుగారు అధ్యక్షతవహించిరి. వైదికప్రార్థనానంతరం కార్యదర్శి మల్లెల శ్రీరామమూర్తిగారు కవిగారిజీవచరిత్రను ముచ్చటించి గ్రంథ ప్రాశస్త్యమును గురించి ఉపన్యసించిరి. 'కవిసమ్రాట్' విశ్వనాథ సత్యనారాయణ ఎం. ఏ. గారు రామాయణకథాతత్వమును చెప్పి కవిగారి రచనా కౌశలమునుగురించి తత్సమపదములతో కూడిన వారికవిత్వపాండిత్యనైపుణ్యమును గురించియు బహుప్రశంసించుచూ ఉపన్యసించిరి. సాహిత్యవిశారద కోన వెంకటరాయశర్మ, విద్వాన్ శతావధాని భమిడిపాటి అయ్యప్పశాస్త్రి, శ్రోత్రియకవి అబ్బరాజు హనుమంతరాయశర్మ పాకయాజి—కవయిత్రి గుడిపూడి ఇందుమతీదేవిగార్లు కవిగారిని ప్రశంసించుచూ ఉపన్యసించిరి, పద్యములను చదివిరి. వృద్ధులను కవిగారికి మహాకవిశిఖామణి యనుబిరుదు సభాముఖమున ఒసంగబడెను. కవిగారు కృతజ్ఞత వెలిబుచ్చి అంతయు రామానుగ్రహమని చెప్పిరి. అధ్యక్షులు అనేక రామాయణములను గూర్చి ముచ్చటించి, కవిగారిని ప్రశంసించిరి. కార్యదర్శి శ్రీరామమూర్తిగారి వందనముతో సభముగించబడెను.

నర్సాపురం

మే 13: జాతీయవార సందర్భములో పోడూరు వాస్తవ్యులు డాక్టరు కోనూరి సీతారామరాజుగారి యిల్లు పోలీసువారు సోదాచేయగా 1942 సంవత్సరములో ప్రకటించిన కాంగ్రెసు కార్యక్రమమునకు సంబంధించిన ఒక కరపత్రము దొరికెను. అందుపై డాక్టరుగారిమీద యిండియా రక్షణచట్టం 39 (6) ననుసరించి కేసు దాఖలు చేయబడెను. నిన్నటి రోజున జాయింటు మేజస్ట్రీటుగారు యీ కేసు విచారించి రెండు సంవత్సరములు కఠిన శిక్ష విధించిరి.

కంట్రోలు తాశీల్‌దారు లంచం కేసు

ఉభయపక్షపు వాద ప్రతివాదనలు

చిత్తూరు, మే 11:

చిత్తూరుధాన్యంకంట్రోలుతాశీల్‌దారు శ్రీ పాపయ్యనాయుడుగారిపైన వేయబడిన క్రిమినల్ కేసును సుమారు నాలుగుసూత్రములుగా విచారించుచుండిన డిప్యూటీ మాజిస్ట్రీటు శ్రీ డబ్ల్యూ. ఇ. జ్ఞానముత్తుగారి యెదుట నిన్నటిదినము ఉభయపక్షముల వాద, ప్రతివాదనలు (ఆర్గ్యుమెంట్సు) జరిగినవి.

"కేసు జరుపుహక్కు—లేదు"

డిఫెన్సు పరముగ మదరాసు అడ్వొకేటు శ్రీ వి. రాజగోపాలాచార్యులుగారు చిత్తూరు న్యాయవాదులు శ్రీ ఎం. ఎస్. శ్రీనివాసరాఘవన్, శ్రీ ఆర్. దేవరాజులు నాయుడుగార్లతో కలసి తమ వాదనను ప్రారంభించుచు, ముద్దాయి ధాన్యం కంట్రోలు ఆఫీసరుగా నియమింపబడినను, ఇతడంతకు పూర్వము రెండవ తరగతి మేజస్ట్రీటుగా నుండెను. మేజస్ట్రీటు కుండిన అధికారములన్నియు వాపసు తీసుకొనబడక ఇప్పుడున్ను ఇతని కట్టే యున్నవి. గావున ముద్దాయి తాను నిర్వర్తించవలసిన విధులలో నక్రమము గా ప్రవర్తించిన వారిని అరెస్టు చేయుటకు కూడా అధికారము గలదు. కావున నే యారాత్రి అరెస్టు చేసెదనని కూడా చెప్పినాడు. ఆ మేరకే చిత్తూరు-కాడ్పాడిరోడ్డులో ట్రాపులో వెళ్లిన ప్రాబేషను సబ్ ఇన్‌స్పెక్టరున్ను తన సాక్ష్యములో ముద్దాయి బండ్లవారిని అరెస్టు చేసెదనని బెదరించినట్లు చెప్పియున్నాడు. కావున, తన అధికారములను సక్రమముగా వినియోగించి కార్యముల నిర్వహించిన తాశీల్‌దారును ప్రాసిక్యూట్ చేయుటకును, విచారించుటకున్ను ప్రభుత్వమువారి యుత్తరువు సి. పి. సి. 197 నిబంధన క్రింద నత్యవసరమనియు, నట్టియుత్తరువు లేక నేరమును మోపి కేసు జరుపుట కోర్టువారికి జూరిస్ డిక్షన్ లేదనిరి.

డి. ఓ. ఐ. రూల్సు వర్తించదు

మరియు నింకను వీరు వాదించుచు, పి. డబ్ల్యూ. 1, ఆళ్వారునాయుడు తన సాక్ష్యములో సేరాన్వేషణకై తాము కొన్ని వస్తువులను కొంతదూరము ఇతర జిల్లాలకు పంపక తీసుకొనిపోయినందులో డి. ఓ. ఐ. రూల్సు సమన్వయించదని చెప్పియున్నందున నట్లు పంపబడిన సరకులనుగూడా త్రిప్పిపంపి తన డ్యూటీని సరవేర్చిన ముద్దాయిపై డి. ఓ. ఐ రూల్సు 34/6, 38/5 న్ను బొత్తిగా సమన్వయించదని వాదించిరి.

హైవే రాబరీకాదు

ముద్దాయి అరెస్టుచేసెదనని చెప్పినది కొట్టివేసినట్లు కాదు. చట్ట విరుద్ధముగా నితడు వెళ్లలేదు. అరెస్టుచేసెదనని చెప్పి సామానుల త్రిప్పి తెచ్చుట ముద్దాయి డ్యూటీగా నున్నందున నిది రాబరీకాదు.

ప్రాసిక్యూషన్ సాక్ష్యములో విభేదములు

ట్రాపును 3 రోజ్లలోను పంపుటకు డి. ఎస్. పి. గారి బంగాళాలో మొదటి సారే ఏర్పాటు కాబడినవని పి. డబ్ల్యూ. చెప్పినందునను, పి. డబ్ల్యూ 19 డిప్యూటి సూపరింటెండెంటుగారు తాను డి. ఎస్. పి. బంగాళానుంచి తన చోటికి వచ్చిన వెనుక పాయంత్రము చిత్తూరు—కాడ్పాడి రోడ్డులోను ట్రాపును పంపవలెనని నిశ్చయించి డి. ఎస్. పి. గారికి తెలిపినానని, చెప్పినందున నిద్దరి సాక్ష్యములో భేద మేర్పడినది.

ట్రాపులో పంపబడినవారు అర్హత లేనివారు

డి. ఎస్. పి. గారు, డి. ఎమ్ గారికి వ్రాసిన జాబులో తాను పోయైన అర్హత గల్గినవారిని గౌరవనీయులైనవారిని ట్రాపుతో పంపినానని తెలిపి క్రాసులో వాళ్ల యోగ్యతలనుగూర్చి ప్రశ్నింపగా పంపబడినవారు అనర్హులని సూచించినందున ట్రాపువెంబడి పంపబడినవారు స్మగ్లర్లను త్రోసివేయబోవువారు, పోలీసులు లోబడినవారు, యోగ్యతయును లేనివారని దృఢముగా చెప్పవలసియున్నది.

పోలీసువారికి, ముద్దాయికిన్ని విరోధము

ఫారెస్టుగార్డు రామస్వాము కేసు జరిగినది మొదలు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీరాములున్ను, పాపయ్యనాయుడుకున్ను విరోధము సంభవించినదనియు మరియు, బెంగళూరులో 1943 సం॥ మే నెలలో జరిగిన డి.ఎస్. పి గారు మరదలి పెండ్లికి చిత్తూరునుంచి సామానుల తీసుకొని పోవుచుండినప్పుడు ముద్దాయి అడ్డగించి నందున మంత ద్వేషభావము ఇరువురికిన్ని పెరిగినందున పోలీసువున్ను, ముద్దాయికిన్ని బహుకాలముగా మనస్పర్థ యున్నదని చెప్పవలసి యున్నది.

డి. ఎస్. పి. గారి అబద్ధసాక్ష్యము

డి. ఎస్. పి. గారు తమ మరదలి పెండ్లి బెంగళూరునందు ఏప్రెలు నెలలో జరిగినదనియు, ఆ పెండ్లికి ఎస్. ఐ. శ్రీరాములు నాయుడుగారు రాలేదనిన్ని చెప్పినది రికార్డు మూలముగా అబద్ధమని తేలినది వారు రేరువురున్ను యించుమించుగా నొకే కాలములో కాపువల్ లీవ్ మే నెలలో తీసుకొనినట్లు యేర్పడినది. సామానులెత్తియున్న చిత్తూరునుంచి తీసుకొని రాబడలేదని డి. ఎస్. పి. గారు చెప్పినదికూడా డిఫెన్సు సాక్ష్యములన్నను, ముద్దాయి ప్లేటుమెంటువల్లనున్ను ఆ మాట అబద్ధమని చెప్పవలసియున్నది.

మరియు, పి. డబ్ల్యూ. 2, వాడు ఎంతమాత్రము ట్రాపుతో పంపుట కర్హుడు కాడని డిఫెన్సు న్యాయవాది వాని యోగ్యతను గూర్చి విమర్శించిరి.

లంచము తీయువాడు ప్రకటించుకొనడు

మరియు, లంచమును పుచ్చుకొన తలచినవాడు రోడ్డులో బహిరంగముగా తాను ప్రకటించుకొనడు. బండ్లవారి కెల్లరితోనున్ను చాలకాలము తన సమాచారమును చెప్పుకొనుచు మాట్లాడెను. అందులో ముద్దాయి యోగ్యతనుబట్టి చూడగా నిత్యడబ్బు చేసియుండునని చెప్పుటకు లేదు. ప్రాసిక్యూషన్ సాక్షులు, ముద్దాయి అచ్చట చాలకాలముండెను, పేరుపర్తించితిమి" అని చెప్పుటకు వీలుండునట్లు చేసినయుక్తిగాని, వేరు కాదు. మరియు, కాడ్పాడిరోడ్డులో లంచము తీసినవాడు ముద్దాయిగా నుండవచ్చునని పి. డబ్ల్యూ. తన క్రిందివారు, బండ్లవారు చెప్పిన గుర్తులను బట్టి యూహించినానని చెప్పుటచేతను, ముద్దాయి వేసుకొనిన ఉడుపులను గూర్చి ప్రాసిక్యూషన్ సాక్షులు వేరువేరుగా చెప్పుటచేతనున్ను ముద్దాయి నెవ్వరున్ను చక్కగా గుర్తించలేదని మాజస్ట్రీటుగారే తెలుసుకొనవచ్చునని అడ్వొకేటుగారు వదిరి.

త్రోవలోనే శోధించియుండవచ్చును

ఆ రాత్రి జరుగు సమాచారమును తెలుసుకొనుటకు వెళ్లిన పి. డబ్ల్యూ 2 (సర్కిల్ ఇన్‌స్పెక్టరు) పలమనేరిలో నుండిన పి. డబ్ల్యూ. 19 డి. వి. ఎస్. పి గారితో కాడ్పాడిరోడ్డులో వేసిన వలలో నొకడు చిక్కెననియు, నతడు ఫలానివాడని న్ని చెప్పివచ్చుచుండగాలం చమునుచేతిలో నుంచుకొనిన ముద్దాయి యెదురుబడి నప్పుడే అతని నప్పుడు బోధించకూడదు. అరెస్టు చేయరాదు. దీనిచేత పోలీసువారికేమిన్ని ముద్దాయిమీద సందేహము, ధైర్యమున్ను లేదు.

"ఇటి శోధన సక్రమముగా లేదు"

శోధనచేయుటకు వెళ్లి 3 ఘంటలకాలం కాలహరణము చేయుటయు, అచ్చట వచ్చిన వారిలో సర్కిల్ ఇన్‌స్పెక్టరును, సబ్ ఇన్‌స్పెక్టరున్ను శోధన చేయకపోవుటయు, క్రిమినల్ ప్రాసీజరుకోడు 103 నిబంధన ననుసరించి గౌరవనీయులైనట్టియు, స్వతంత్రులైనట్టిన్ని ఇద్దరిని ఉంచుకొని శోధన చేయకపోవుటయు, నచ్చటనుండిన పెద్దమనుష్యులను కూడా బయట పొమ్మనుట, యీ కారణములచే శోధన క్రమముగా లేదని చెప్పవలసియున్నది.

ఎవ్వరైనా జేబులో రుజువు పెట్టియుండవచ్చును

శోధనచేయుటకు వెళ్లినవారిలో డి. ఎస్. పి. గారు నోట్సు జాబితాను తనిఖీ చేయుచుండగాను, డి ఎమ్. గారు మరి యొకప్రక్క చూచుచుండగాను ఇతర పోలీసు సబార్డినేట్సు కోటు పాకెట్టులో రుజువులనుంచినారో, లేక అందరికిన్ని ప్రవేశించుటకు సులభసాధ్యమైన ఆయింటిలో ముందురాత్రి పోయి యట్లు పెట్టియుండవచ్చునేమో యని చెప్పవలసినంత వీలున్నది.

కోర్టువారు యీ శోధన కెంతమాత్రము విలువనియ్యరాదనియు, తబ్బిబ్బులుగానున్ను, తల్లక్రిందుగానున్ను సాక్ష్యమిచ్చిన 1 కటో పి. డబ్ల్యూ. సాక్ష్యము నెంతమాత్రము నమ్మరాదనిన్ని కోర్టువారిని కోరుచు ముద్దాయి అన్నివిధముల నిర్దోషి యని, నిరూపించి వాదించి వాదనను ముగించిరి.

పిమ్మట, ప్రాసిక్యూషను తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటరు, రా॥శ్రీ వెంకటరమణ అయ్యరుగారు డిఫెన్సు కౌన్సిలువారు ప్రేరేపించిన విషయముల కన్నిటికిన్ని తగు సమాధానముల చెప్పుచు ప్రతివాదనగావించిరి.

పబ్లిక్ ప్రాసిక్యూటరుగారి ప్రతివాదనకు మరలనున్ను కొన్ని యంశములకు డిఫెన్సు కౌన్సిలువారు ప్రత్యుత్తరమిచ్చి తమ కేసును బలపరచి మాటలాడిరి.

అంతటితో ఉభయ వాదములున్ను పూర్తి కాబడినవి.

తీర్పు నిన్నటి ఆంధ్రపత్రికలో ప్రకటింపబడినది.

బొంబాయి మార్కెట్ ధరలు

బొంబాయి, మే 15:

వెండి హాజరు	139-2-0
,, సెటిల్మెంటు వాయిదా	137-10-0
బంగారు హాజరు	75-6-0
,, సెటిల్మెంటు వాయిదా	75-6-0
సరకు	51-12-0

మద్రాసు పాకీవాళ్ల జీతం హెచ్చించాలి

కార్పొరేషనులో చర్చ

చెన్నపురి, మే 14:

మగ కూలీలకు రూ 30లు, ఆడకూలీలకు రూ 25 పిల్లవాండ్రకు రూ 20/- చొప్పున జీతం ఇష్టంవచ్చినన్నాళ్ళు పనిచెయ్యనియ్యాలని, హెచ్చించాలని కార్పొరేషన్ క్రింద పనిచేసే పాకీవాండ్లు పంపుకొన్న దరఖాస్తును సభవారు చర్చించారు. తమ ప్రతినిధిగ కార్పొరేషనుకు ఒక సభ్యుని ఎన్నుకొనే ఏర్పాటుగూడా చెయ్యాలని కోరారు.

3,000 మంది పనివాండ్రకు జీతం హెచ్చిస్తే సాలుకు రూ 8 లక్షలు ఖర్చు అవుతుందనీ, సాధ్యమైనంతవరకు వారి మొరలను దయార్ద్రహృదయులై ఆలోచిస్తామనీ, ఏప్రిల్ 26 వ తేదీన ఈ విజ్ఞప్తిని పంపి 21 రోజులు గడవు నిచ్చారనీ, వారి కోర్కెల మన్నించక పోతే సమ్మె చేస్తామని చెప్పారనీ, అల్లా చేస్తే వచ్చే ఫలితాలకు వారే బాధ్యులౌతారని కమిషనరు నోటు తెలుపుతోంది.

చాలా సేపు చర్చ జరిగినమీదట సమ్మె బెదరింపును పాకీవాండ్లు ఉపసంహరించుకోవాలనీ, వారి విజ్ఞప్తిని విచారించుటానికి సభవారు ఒక సంఘాన్ని నియమించాలనీ, వారి నివేదిక ఒక నెలలో సమర్పించాలనీ చెంగల్వరాయుడుగారు ప్రతిపాదించిన తీర్మానం సభవారం గీకరించారు.

శిశురక్షణ శాలలు

కీల్పాకులో శిశురక్షణాలయానికి రూ. 13,000 పెరంబూరు, పులియంతోపు, పరవాకం, జార్జిటౌను, చూలై, మైలాపూరులలో శిశురక్షణాలయాలకు రూ. 24,000 సభవారు మంజూరు చేశారు.

నగరాభివృద్ధి సంఘంవారి నివేదికను సభవారామోదించారు.

శ్రీ తుషార్ కాంతిఘోష్‌కు పౌరసన్మానం

మేయరు డా॥ నియంతుల్లాగారి అధ్యక్షతను నిన్న సాయంత్రం రిప్పన్ భవనాల్లో జరిగిన మద్రాసు కార్పొరేషనుసభలో అమృతబజార్ పత్రికాసంపాదకులు శ్రీ తుషార్ కాంతిఘోష్‌గారికి వారి రాక సందర్భంలో సమర్పించటానికి, ఖర్చులకు సుమారు 150/- మంజూరుచేశారు.

బావట్లలో బియ్యం కొరత

మే 12:—యీమధ్య 7 వ తేదీ వరకు బియ్యపు ఫ్యాక్టరీలు ధాన్యంలేక వర్కింగ్ ఆపివేసిరి. పట్టణములోను చుట్టుప్రక్కల గ్రామాదులలోను ప్రజలు రెండు మూడు రోజులు బియ్యంలేక తహతహలాడిపోయిరి. బావట్ల ఫ్యాక్టరీలకు నర్సాయపాలెం రైతులనుండి కంట్రోలు ధరలకు ధాన్యము యిప్పించిరి. 8, 9, తేదులలో మాత్రము తహసీల్‌దారువారు గ్రామసంతయు 5, లేక 6, చిల్లర అంగళ్లు పెట్టి బియ్యము కంట్రోలుప్రకారం 2 మానికలు 2 గిడ్డెలు అమ్మించిరి. అంతకు తగ్గించి బియ్యము అమ్మినవారు ప్రాసిక్యూషన్ చేయబడుదురని వెంటనే తహసీల్‌దారువారు ప్రకటించిరి. (ఒ వి.)

మదరాసు ధరలు

మదరాసు, మే 15:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుకోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెసినెవస్సు డిటో ఆపీసువెల 70-3-0: 71-0-0 వేరుసెనగ మూడె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది) 1 కి చెక్కురకం 160-0-0 ఎక్సుపెల్లర్ పేల్చ్‌టాక్సు రోడ్డ 164-0-0 పెంకాయ మూడె 38 పౌనుగల డబ్బా 1 కి 17-2-9 కొబ్బరి కాయలు (పిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలెవరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగంది 11 వ రకం 200-0-0:

చక్కెర: కాన్పూరు 45-12-9. 48-14-3. బంగారు, వెండి: పవరను 1 కి (విల్లరధర) 52-4-0 పెద్దబంగారు తులం 75-12-0: సీసువెండి తులము 100 కి (రెడి) 140-0-0: నులంవెండి 1 కి 1-7-0.

పేల్చ్‌టాక్సు, ప్రత్యేకం.

(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు 20½ కంబోడియా (10పౌ॥ కట్ట) 15-8-0: 40 నెం. కామదేను (10 పౌ॥) స్టాకులేదు 60 నెం. పయనీరు (5 పౌను) స్టాకులేదు 60 నెం యస్. కొబారి (11 వ రకం పౌ॥ 5 కట్ట) స్టాకులేదు 60 నెం. అళగప్ప కొచ్చిన్ (5పౌను. స్టాకులేదు 80 నెం పయనీరు (5 పౌనులు) స్టాకులేదు 80 నెం యితరరకాలు (5 పౌనులకట్ట) 29-3-0: 100 నెం పయనీరు స్టాకులేద. డిటో యితర రకాలు స్టాకులేదు.

"లివర్‌టైన్స్"
పిల్లల కడుపులో బల్లవ్రాపికి

డివిజన్ 4. మద్రాసు కార్పొరేషన్.

ఎన్నికకు అభ్యర్థుల ఫైనల్ జాబితా.

వరుస నెంబరు.	అభ్యర్థుల పేర్లు.	అభ్యర్థుల అడ్రెసు.	అభ్యర్థులకు నిర్ణయించిన ప్రత్యేక రంగులు.
1.	జి. దొరైసామి.	57/59, నల్లప్పవాడ్యార్ స్ట్రీట్, చాకలిపేట.	ఆకుపచ్చ.
2.	కే. ఏ. ఎం. ఎస్. పెరుమాళ్ నాడార్.	పాత నెం 14, కొత్త నెం 10, నారాయణప్ప నాయకన్, గార్డెన్ 6-వ లేను, చాకలిపేట.	ఎరుపు.
3.	ఎన్. తిరువేంగడ నాయగర్.	24, రామానుజ అయ్యర్ స్ట్రీట్, పాత చాకలిపేట.	పసుపు.

ఇదివరకే తెలుపబడిన పోలింగుస్టేషనువద్ద 1944 సం॥ మే 20-వ తేదీ ఉదయము 7 గం॥ల నుండి 12 గం॥ల వరకున్ను, మ॥ 1 గం॥ నుండి సా॥ 6 గం॥ల వరకున్ను పోలింగు జరుగును.

ఓ. పుల్లారెడ్డి,
కమీషనరు.

గుమాస్తా ఉద్యోగముల ఖాళీలు

న్యూఢిల్లీ, G. H. Q (1) యింజనీర్ యిన్‌చీఫ్ ఆఫీసులో దిగువ తెలిపిన గ్రేడులమీద తాత్కాలికపు ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

గుమాస్తాలు.	జీతములు. కనీసము.	గరిష్ఠము.
అప్పర్ డివిజన్	రు. 90/-	రు. 300/-
లోయర్ డివిజన్	రు. 45/-	రు. 100/-
టైపిస్టు	రు. 45/-	రు. 100/-

పైన తెలిపినట్లు యింక్రిమెంట్లు కలిగినవికావు. ఉద్యోగములకు పింఛనులేదు. వ్యక్తుల జీతములు, పైనతెలిపిన ప్రమాణములో మెట్టమొదట యోగ్యతలనుబట్టి నిర్ణయింపబడి, తెలివితేటలుబట్టి అప్పుడప్పుడు మారుచుండును.

అంగీకరింపబడిన అభ్యర్థులు న్యూఢిల్లీ యింజనీర్ యిన్‌చీఫ్ G. H. Q (1) ఆఫీసులో చేరవలెను.

దరఖాస్తులు అభ్యర్థుల స్వదస్తూరిలో వ్రాసి, యోగ్యతాపత్రములతో దిగువ అడ్రసుకు పంపుకొనవలెను.

S. O. R. E. II (LIAISON) Madras.
Parry's Old Buildings,
First Line Beach, Madras.

1944 మే 30 వ తేదీకి మించకుండా దరఖాస్తులు పంపుకొనవలెను.

పంపిన దరఖాస్తులలో అభ్యర్థులను సెలెక్టుచేసి, వారు ఫలానా తేదీన మద్రాసులో స్వయముగా వచ్చి చూచుటకు వారికి తెలియజేయబడును.

తాను దరఖాస్తుచేసిన ఉద్యోగము పేరు తెలియపరచుచు అభ్యర్థి తన దరఖాస్తులో దిగువ సూచనలు ఉదహరించవలెను.

(a) పేరు, అడ్రసు.
(b) వయస్సు.
(c) విద్యా తదితరయోగ్యతలు.
(d) లోగడ అనుభవం.
(e) ప్రస్తుత ఉద్యోగము. గవర్నమెంటులోగాని, యెసెన్షియల్ సర్వీసులలోగాని యిదివరకే పనిచేయుచున్న యెడల, పైన తెలిపిన ఉద్యోగములో చేరుటకు అనుమతి యొసంగుచు ప్రస్తుతపు యజమాని వ్రాసి యిచ్చిన ఒరిజినల్ ఉత్తరము పంపవలెను.

నిమిషమునకు 35 మాటలు అంతకుపైనస్పీడు గల టైపిస్టులు మాత్రమే దరఖాస్తు చేయవలెను.

ఉద్యోగములో చేర్చుకున్న తరువాత మద్రాసునుండి ఢిల్లీకి అభ్యర్థులకు ప్రయాణ ఖర్చులు యివ్వబడవు.

రమ్మనమని వ్రాతపూర్వకముగా పిలిచిన అభ్యర్థులు మాత్రమే వచ్చి స్వయముగా సందర్శింపవలెను.

Major,
S. O. R. E. (LIAISON), Madras.



తమరు పరాకు చిత్తగిస్తున్నారు!

..."సిజర్స్" సిగరెట్లు త్రాగకపోవడంవల్ల. సిగరెట్లు కాల్చటంలో విచక్షణగలవారందరికి అవి సంవత్సరాల నుండి అత్యంతప్రియంగా వున్నవి—"సిజర్సు" కాల్చకుండా వుండలేనంత మంచి సిగరెట్లని వారికి తెలుసును.

10 సిగరెట్లు 3½ అణాలు.

స్థానికంగాగాని, రాష్ట్రీయంగాగాని, పన్ను అమలులో వుంటే, చదరు పన్నుగూడ దీనికి చేర్చబడును.

WILLS'S SCISSORS CIGARETTES

6/145

గజదొంగ

గోంగా, మే 13:

పోలీసులు చేధించిన గజదొంగను అరెస్టు చేశారు. ఈ దొంగ గంజాం జిల్లా నుంచి పోలీసులనిఘా తప్పించుకుని పారిపోవటం ఇతనికి 12 మారు లేస్తున్నవి; 13 పర్యాయములు జైలుశిక్ష అనుభవించాడట. అరెస్టుచేసిన తర్వాత, ఇతడిని సోదా చేయగా, ఇంజక్షను కన్నంవేసే సామానులు కొన్ని పోలీసులకు దొరకినవని తెలుస్తున్నది

అరుపుకౌలు పాడుగింపు బిల్లు

వాషింగ్టన్, మే 13:

అమెరికన్ సెనెటు రద్దుచేసిన అరవుకౌలు పొడుగింపు బిల్లు పథకాన్ని ప్రజాప్రతినిధులసభ అమోదించింది రూజ్వెల్ట్ సంతకం కోసం పంపబడింది 1944 జనవరి 1-వ తేదీ మొదలు అరవుకౌలు విధానం నుంచి కొంత సంవత్సరంపాటు అమలులో వుండడానికి ఈ బిల్లు అంగీకరిస్తుంది

ఆహారధాన్యాల దిగుమతులు

ప్రభుత్వపు ఉపేక్ష

అ. భా. వా. సమ్మేళన విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 13:

ఆహారధాన్యాల నివారణ సంఘంవారి శిఫార్సులను అమలుజరిపేవరకు ప్రభుత్వమువారి వివరణ ప్రకటించి యుండిగూడ, ఆచరణలో ఉపేక్షచేయుచున్నారని ఆక్షేపిస్తూ కేంద్రభారత వాణిజ్యమండలి వారు రాష్ట్రప్రభుత్వంవారికి ఒక విజ్ఞప్తిని పంపించిరి.

అయిదులక్షల టన్నుల ఆహారధాన్యాలను కేంద్రప్రభుత్వంవారు నిలవచేసి యుంచాలనీ, తరువాత నాలీనా, ప్రజల వినియోగార్థం 10 లక్షల టన్నులను ఇతర దేశములనుండి దిగుమతి చేయుచుండవలెననీ పైసంఘంవారు సూచించియుండిరి. అయినా 1944 జనవరితో ముగిసిన 13 నెలలలోనూ 864 వేల టన్నులకంటె ఎక్కువ సరకును ప్రభుత్వంవారు దిగుమతి చేయనేలేదు. ఇది విచారణసంఘ వారు సూచించిన "నిలువ"కే చాలదు ఇక ప్రజల కుద్దేశింపబడిన 10 లక్షల టన్నులమాటెక్కడ? అని సమ్మేళనంవారు ప్రశ్నిస్తూ ప్రభుత్వంవారి రిపుడున్న నాకాసౌకర్యములకు, ఆహారధాన్యాల దిగుమతులకు విని యోగింపక, అనవసరమగు ఇతర విలాస వస్తువుల దిగుమతి కుపయోగిస్తున్నారని ఆక్షేపించారు.

భారతప్రభుత్వంవారి విజ్ఞప్తికి సమాధానమిస్తూ ఆహారధాన్యాల సంఘంవారి శిఫార్సులపై తాము నిరంతరం చర్యలైకొనుచునే యుంటిమనియు, యుద్ధపరిస్థితులచే నాకాసౌకర్యములు లభించకపోవుటచే కావలసినంత సరకు దిగుమతి చేయుటకు వీలులేకపోయెననియు తెలిపిరి.

మిలిటరీవానికి యావజ్జీవ శిక్ష

రైలుబండి హత్యకేసులో

బరంపురం, (బెంగాల్) మే 11:

రైలుబండి హత్యకేసులో నేడు మార్షిదాబాద్ జిల్లాజడ్జి మహమ్మద్ రసూల్ అనే మిలిటరీవానికి యావజ్జీవ కారాగార శిక్ష విధించాడు. ప్రాసిక్యూషన్ కేసు ఇది: 1943 మార్చి 24 వ తేదీన రైలుబండిలోకి ఎక్కవలెనని ముద్దాయి, మరికొందరు కలిసి ప్రయత్నించగా మనోరంజన్ అనే ప్రయాణీకుడు అడ్డగించాడు. వివాదం ఆరంభమైంది కబళ రైఫిల్ తీసిన ముద్దాయి కాల్చి, మనోరంజనను చంపివేశాడు.

వేజీలు 840 **సంపూర్ణభక్తవిజయము** వెల 6-0-0

భరతఖండ మంతయు ఖండరించి, అనేక తీర్థక్షేత్రములు భక్తులను యోగులను సేవించి విజ్ఞానమార్జించినట్టిన్నీ, ఆంధ్ర, ఆంగ్ల, హిందీ, బంగాళీభాషలలో మహాపండితులైనట్టిన్నీ శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారి రచించినారు. దళసరికాగితాలు, కాలికో బైండు రు 4-0-0 ముఖచిత్రం లైథోగ్రఫీ పేరు తెలుపువారికి ఖర్చులు మేమే భరించి పుస్తకం పంపెదము. సరస్వతీ పవర్ ప్రెస్ రాజమండ్రి. అని వ్రాసేది.

మాయ

నిజమైన కల్చర్ రంగూన్ డైమండ్లు

నిజమయిన రంగూన్ డైమండ్లు.

మిక్కిలి శ్రేష్ఠమయినవి.

అన్ని సైజులలో దొరకును.

98. మింటుస్ట్రీట్. కపూర్‌చంద్ అండ్ కో., మదరాసు.

మొగలులకాలంలో ప్రజలు ప్రయాణములకు

ఇనుపగుండ్లు అమర్చిన చక్రములతో గరగరమని నడచు బండ్లలో ప్రయాణము చేయుటకు విసిగివేసారేవారు.

కాని యిపుడో

స్వస్తికా బ్రాండ్ బండ్లపై గ్లు

టోంగా పైరు

మీకు అట్టి భయము తొలగించి మీ బండి సముద్రపు అలలుమాదిరి మెత్తగా నడచునట్లు చేసినది.

THE EAST INDIA RUBBER WORKS LTD. PRODUCT.

డిస్ట్రిబ్యూటర్స్:

బసంత్ గోకేల్ అండ్ కో

గాంధినగర్, బెంగుళూరు సిటీ.

పునర్యౌవనం పొందేదెట్లా?

రెజువైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించునన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజుననే సత్ఫలితం కనిపిస్తుంది. రెండు బొమ్మలున్నవి. ఒకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తి కాలానికి రెజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వన సౌఖ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 1(2-56)

పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం. నిగ్రహశక్తిగలవారికి మాత్రమే ఔషధము పంపబడును.



అడ్రసు:-AKSIRI DAWA KHANA, Kalan Mahal (A.P M.) P. B. 41, DELHI.

స్టాకిస్టులు:అప్పాఅండ్ కో., వైనాబజారు, మద్రాసు.

రాజా స్నో

మొటిమలను పోగొట్టి అందము నిచ్చును

వెల రు. 1-4-0.

రాజా స్నో హైర్ ఆయిల్

సీసా ఖరీదు రు. 2/-

Kirloskar సెంట్రిఫ్యూగల్ పంపులు

శ్రేష్ఠమైన సామానులతో ఆధునికమగు యింజనీరింగ్, డిజైను ప్రకారము తయారు చేయబడినది.

- సైడ్ సక్షన్ పంపులు
- హారిజంటల్ స్ప్లిట్ కేసు (సింగిల్ మరియు టు స్టేజిపంపులు)
- మలినము అడ్డపడని పంపులు



కెపాసిటి 10 జి. పి. ఎం. నుండి 2000 జి. పి. ఎం. వరకు

కీర్ సొల్యూషన్‌కు, నేతమిల్లులలో యితరపనులకు కావలసిన అన్ని ప్రత్యేకమగు క్యాస్టు ఐరన్ పంపులను తయారుచేయుదుము.

KIRLOSKAR BROTHERS, LTD.,.....KIRLOSKARVADI.

కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్., కిర్లాస్కర్ వాడి.

హాలెండియాలో భారతీయుల విముక్తి

శత్రువులు యుద్ధఖైదీలుగా చిక్కినవారు

న్యూఢిల్లీ, మే 11:

బూకా కనుమదగ్గర్న బోర్నియో విమానాశ్రయంపైనా, కాహిలీ సమీపంలో వున్న ముగాయ్‌మిమన్‌పైనా మీడియం బాంబర్లు దాడులుజరిపినవని మిత్రరాజ్యకార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది.

విమానయుద్ధం

మిత్రరాజ్యభారీబాంబర్లు మే 10 వ తేదీన బ్లాక్‌పట్టణంపైనా, గిడ్డంగులపైనా ఈటన్‌లోని రిపేర్‌షాపులపైనా, రామానాశ్రయంపైనా కూడా దాడులు జరిపినవి 30 జపాన్ విమానాలువచ్చి మిత్రవిమానాలను దీటించినవి. 30 నిమిషాలసేపు విమాన యుద్ధంజరిగింది. ఆరుశత్రువిమానాలు నాశనంచేయబడినవి. మిత్రరాజ్య విమానం ఒకటి నష్టపడ్డది.

హాలెండియాపై అమెరికన్ సేనలు ఏప్రిల్ 23-వ తేదీన సాగించిన దండయాత్ర ఫలితంగా 462 మంది భారతీయులకు శత్రుచర తప్పింది. వీరిలో హిందువులు, మహమ్మదీయులు సిఖులువున్నారు. వీరుమలయా యుద్ధంలో జపాన్‌వారికి ఖైదీలుగా చిక్కారు. వీరికి జపానువారు ఏవిధమైన సౌకర్యాలను కలుగజేయక హింసపెట్టారట. హాలెండియా దండయాత్ర ఫలితంగా శత్రుచరనుంచి విముక్తి పొందినవారిలో చాలామంది మిషనరీలు, ఇతర కాందిశీకులు ఒక ఆస్ట్రేలియన్ రేవుకు తీసుకుపోబడినారు.

క్రిప్స్‌పట్ల ప్రాతికూల్యం

వోటర్ల వైఖరి

లండన్, మే 12:

లండనులోని "డెయిలీ ఎక్స్‌ప్రెస్" పత్రిక అతివిచిత్రమైన రాజకీయ వివరణను ఒకటి సోషలిస్టుపార్టీవారు సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌కు వచ్చే ఎన్నికలలో ప్రతికూలంగా వుండడానికి నిర్ణయించుకున్నారు. తూర్పు బ్రిస్టల్ నియోజకవర్గ వోటర్లలో నూటికి 65 మంది పైగా ఈ ప్రతిపాదనకు ప్రతికూలంగా వున్నారని 'డెయిలీ ఎక్స్‌ప్రెస్' వివరణకల్లు స్పష్టపడింది. నూటికి 21 మంది అంగీకరించారు. 14 మంది తమకా గోడవే తెలియదన్నారు.

ఈ వివరాల కారణంగా సోషలిస్టు పక్షంవారు తమ నిర్ణయాన్ని మార్చుకుంటారేమో తెలియదు. (ఒ. వి.)

ముస్లిమ్‌లీగు కార్యాచరణ సంఘసభ

న్యూఢిల్లీ, మే 13:

పంజాబు ప్రధాని వైఖరివల్ల ఉత్పన్నమైన సమస్యలను చర్చించుటకు ముస్లిమ్ లీగు కార్యాచరణ సంఘసభ నేటి ఉదయము యిచ్చట జరిగెను. నవాబ్ మహమ్మద్ ఇస్మాయిల్‌ఖాను అధ్యక్షత వహించెను. నవాబ్‌జాదా లికాయతాలీఖాను, మాండోట్ నవాబు, కాజీమహమ్మద్ ఇసా, ఇస్సాల్‌సేటు మున్నగు ప్రముఖులున్న సభ నలంకరించిరి. పంజాబు ప్రధాని సభకు రాలేదు రేపు ప్రధాని మాలిక్ ఖిజర్‌హయత్‌ఖాను ప్రకటనను విచారించుటకు సభవారు నిశ్చయించిరి.

మే 13 లేక 14 తేదీన జరుగు కార్యాచరణసభకు హాజరు కావలసిన దని నవాబ్‌జాదా లికాయతాలిఖానుపంపిన లేఖకు వందనపూర్వకముగ ప్రత్యుత్తర మొసంగుచు సభకు హాజరగుటకు తాను ప్రస్తుతం ఢిల్లీరావీలులేదని ప్రధాని మాలిక్ ఖిజర్‌హయత్‌ఖానుగారు తెలిపిరి.

ఆ. ప్రె.

కృష్ణాకాలువల రివేర్లు

బెజవాడ, మే 15:

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం అధ్యక్షులు శ్రీ కడియాల గోపాలరావుగారిట్లు వ్రాయుచున్నారు:

ఈ సంవత్సరం కృష్ణడెల్టా భూములకు నీటి సప్లయి వృద్ధిచేసి దాదాపు 40 వేల యెకరముల భూమిని కొత్తగ సాగులోనికి తీసికొనివచ్చుటకై బందరు, రవీసు ఏలూరు కాలువలలో ప్రత్యేకంగ కొన్ని రిపేర్లు జరుప ప్రభుత్వంవారుద్దేశించిరి. కాని ప్రభుత్వంవారు నిర్ణయించిన కూలీలను అంగీకరించి పని చేయుటకు కార్మికులు రానందున ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంవారు బందరు ఏలూరు కాలువలలో రిపేరు పనులు జరుపవూనుకొనిరి. కార్మికులను తెప్పించి త్వరితముగ ఈ పనులు ముగింప ప్రయత్నములు జరుగుచున్నవి. అన్ని కాలువలు జూన్ 1 వ తేదీ నాటికి తెరువబడునని ఎజిక్యూటివు ఇంజనీరుగారు తెలుపుచున్నారు. కావున రైతులు ఆకుమళ్లు పోయకుండ వుండవలసిన దనియు నారువులను ఎండకట్ట వద్దనియు కోరుచున్నారు.

కాంగ్రెసులో రాజీ

1-వ పేజీ తరువాయి

ణముల నాధారము చేసుకొని, ప్రభుత్వం ప్రస్తుత అన్యాయము నిటులే జరుపుచుండునా? మిత్రరాజ్యములు పొందుచున్న విజయపరంపరలు వారిలో సౌహార్దమును, కర్దింపలయగ. వారి నెచ్చెలిగ ఉదారస్వభావులుగ చేయవలయును. లేకున్న తమ యుద్ధాశయమని అతిగంభీరముగ మిత్రరాజ్యములు ప్రకటించిన నూతన స్వాతంత్ర్యకవకాశ మెక్కడి? అట్లాంటిక్ ప్రజాళిక అస్వడే అట్లాంటిక్ పొగగా మారిపోయినది ప్రపంచము నంతను అక్షరాజ్యములాక్రమణ జరుగగ విషమపరిస్థితి యేర్పడు కనిపించినంత ఉత్సాహకరముగ నేడు మిత్రమండలి విజయ సమయమున కన్పించుటలేదు. చాల బాధాకరమగు విరుద్ధము, ఇయ్యది.

క్రిప్సుసూచనలు మరాలి

"ప్రపంచమునకు శాంతియుతమైన సౌభాగ్యవంతమైన భవిష్యత్తుకు మిత్రమండలి విజయము అత్యంతావశ్యకము. కాని అదిబక్కటే చాలదు. లక్ష్యములు వెన్వెంటనే ఖచ్చితముగ నిర్వచింపబడి, అమలు జరుగనియెడల వారిదృష్టి మేఘావృతమై పోవును. ఆశాభంగము, కొంతవరకు నిరాశ కూడ ఏర్పడగలదు. కాని, ఈ ప్రశ్నలన్నింటికిని, మిత్రమండలిద్వారా, అక్షరాజ్యముల విజయముచే సంభవించు విపత్తు లెట్లు నివారింపబడగలిగెనో చెప్పుటయే సరైన సమాధానము. ప్రపంచ పరిస్థితులు, వైకల్పితి పూర్తిగా మారినది. 1942 నాటి వ్యవహారములు తొలగిపోయినవి. అందుచే ప్రభుత్వము తదితర పక్షములు అన్నియు వర్తమాన, భవిష్యత్తు వ్యవస్థల కనుగుణముగ తమ విధానమును మార్చుకొన వలయును. క్రిప్సు సూచనలు ఇంకను అమలునందే యున్నవని ప్రకటింపబడుచున్న 1942 నాటి కంటె హెచ్చుగ అధికారమును భారతీయులపరము చేయనున్నట్లు మార్చివేసి, ఆ సూచనలపై రాజీ పడుటకు వివిధ పక్షములకు ప్రభుత్వము అవకాశము కల్పించవలయును.

చిల్లరవిడుదల వ్యర్థం

"ప్రస్తుతము భారతదేశమున కాఠిన్యము హెచ్చుచున్నది. కాంగ్రెస్ నిర్బంధితులను చిల్లర చిల్లరగ విడుదల చేయుటవలన పరిస్థితియం దవసరమైన మార్పు కలగదు. ఈ చిల్లర విడుదలవల్ల ఏమీ ప్రయోజనము లేనపుడు, దేశంలోని పరిస్థితుల చక్కచేయగల పెద్దవారి నేల విడుదల చేయరాదని ప్రభుత్వమును ప్రశ్నింపనగును. ప్రజాప్రభుత్వమును స్థాపించ ప్రభుత్వ సంకల్పమైన దేశమునం దేదో ఒక విధమగు రాజకీయ పరిష్కారమును ఇచ్చుట అవసరముకాదా?

జిన్నా వింతెధోరణి

"జిన్నాగారివైఖరి దేశంలోని ప్రతిష్టంభనమును చిరస్థాయిగ చేయుచున్నది. పంజాబ్‌లో తమమంత్రిని బర్తరపు చేసినను ఆవేశమున ఆ విషయమును అఖిలభారత సమస్యగ చేయుదునని మాట్లాడిరి. కాని జిన్నాగారు కొంతికాలము యావద్భారతమే లేదని ఎలుగెత్తి చాటుచుండేడు పంజాబుమంత్రి బర్తరఫు విషయమును అఖిలభారత సమస్యగ ఎట్లు చేయుదురో తెలియకున్నది. కారాగార బద్ధమైయున్న నాయకుల విడుదలచేసి, వారితర రాజకీయ పక్షములతో సంపర్కం కలిగించుకొని, న్యాయమగు రాజీపరిష్కారమునకు ప్రయత్నించుటకు ప్రభుత్వము అవకాశ మొసగిన తనబాధ్యతను నిర్వర్తించుకొనిన దగును.

ప్రజల్లో అనుమానం

"యుద్ధానంతరము భూతల స్వర్గమును ప్రసాదింతు మని ప్రభుత్వమువారు ప్రకటించుచున్న ప్రజాళికలందలి ఋజువర్తనమును ప్రజలు శంకించు చున్నారు. తమకే నమ్మకములేనట్టి స్వర్గలోకమున ఎన్నియో సుఖముల తమ కొసగెదమని పురోహితులు అన్నికాలములలోను, అమాయకులసుసామాన్యప్రజల మోసముచేయుట పరిపాటి. నేటి ప్రభుత్వవిధానమా విషయమును మన స్మృతిపథమునకు మరల దెచ్చుచున్నది. వెనుకటివలెనే నేడును "ఇబ్బు వెల్లించు.అప్పు అప్పుగానే వుండనివ్వండి" "అనుపద్ధతియే" కాబోలునని ప్రజలు అనుమానించుచున్నారు.

కాంగ్రెసుకు విజ్ఞప్తి

"భారతదేశమందలి పరిస్థితులు సరిగ పరిశీలించి ప్రభుత్వ చర్యలకొంత కొత్త దృక్పథముతో పరిశీలించవలసిందని కాంగ్రెసువారుల కోరుచుంటిని. క్రిందటి కొలది సంవత్సరములలో సంపాదించిన రాజకీయాభివృద్ధికూడ పోయినదను కాంగ్రెసు ఆరోపణ వాస్తవమైనదే కాని ప్రపంచ వినాశనమునె ఆపదిరించు ప్రచండయుద్ధము జరుగుసమయమున ప్రభుత్వాధికారము కేంద్రీకరింపబడుట సహజమే. కాని విజయమును సాధించిన మిత్రులు కూడ మిత్రరాజ్యము లిచ్చే నిరంకుశముగ ప్రవర్తించునని తలంపరాదు. కాని అంతర్జాతీయంగా పరిశీలించిన మిత్రమండలి యితర దేశములకలె మనమును యుద్ధఫలితముల పంచుకొనగలము."

10-వ నేషనల్ ఇండస్ట్రియల్ ఎక్జిబిషన్,

రాజమండ్రి.

పిఠాపురం యువరాజుగారి బంగాళాకు ఆవలనున్న స్థలంలో మార్చి 1944 జూన్ 9 మొదలు అభివృద్ధిగోదావరి పుష్కరములలో పైన తెలిపిన ప్రదర్శనము జరుగును వారివారి వస్తువులు ప్రదర్శించుటకు పారిశ్రామికులకు, శిల్పులకు దివ్యమైన తరుణము. స్టాలులకు వెంటనే బుకింగు చేసికొనుడు. వివరములకు:—

ఎస్. జాకుద్దీన్,

మేనేజింగ్ ప్రొప్రయిటరు,

నేషనల్ ఇండస్ట్రియల్ ఎక్జిబిషన్, రాజమండ్రి.

నాన్‌కో

రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.

ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది.

మీ టైర్లు, కాన్వాసుయొక్క మొదటి పొర బయటపడకముందే, రీబిల్డింగుకు నాన్‌కో రబ్బర్ వర్క్సుకు పంపి జాగ్రత్త చేసుకొనండి.



సర్‌లైట్ స్యాకరు చెప్పుచున్నది . . .

"స్వయముగా శుభ్రపరచు నురుగుతో మలినమైన దుస్తులను ఉడుకుట మిక్కిలి సులభము. నేనును నాతోడి స్యాకింగుచేయు వారును సర్‌లైట్ సబ్బును వాడుటచే నాకు తెలియును. స్వయముగా శుభ్రపరచుట అనగా నురుగు ముఱికిని పోగొట్టి తానే తెల్లగాచేయగల శక్తి కలిగియుండుట సర్‌లైట్ సోప్ నురుగును బట్టలకు అదిమిన అది బట్టలను ఉడక వలసిన కష్టము లేకయే ముఱికిని తీసి వేయుచున్నది. మనయొక్క సోప్‌చేయు కాస్త్రజ్ఞులు నురుగులో యెక్కువగా చురుకుదనము యున్నదని చెప్పుచున్నారు. అట్టి చురుకు దనముగల సబ్బు ముఱికిని అంటిన వెంటనే దానిని పట్టుకొని వెడలగొట్టు చున్నది."

సర్‌లైట్ సోప్

ప్రయత్నముగా పనిచేయు నురుగుగలది

ఇప్పుడు మైనపు కాగితంలో వచ్చుచున్నది

S. 64-33 TL

లివర్ బ్రదర్సుచే తయారు చేయబడినది

The Time of your life

★ "1884 లో బాంబే బ్రాంచీనుండి కొన్న గడియారం రకీదు సకలును పంపుకున్నాను . . . ఆ గడియారము యిప్పటికీ సరిగా పనిచేస్తూ మైలు రిప్పలేకుండ చూపిస్తున్నదని వేరే వ్రాయనక్కరలేదు."

—బి. ఎం. హెచ్, హైదరాబాదు.

ఫేవర్ - లూబా

I II III IV V VI FAVRE-LEUBA VII VIII IX XXI XII

FAVRE-LEUBA & COMPANY LIMITED BOMBAY AND CALCUTTA

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T.Madras.